వ్యవసాయాభివృద్ధికి
మంచి సాధనం
టెక్స్‌మో మోటార్ & శ్రీరామ్ పంపులు
2 సంవత్సరాలు గ్యారంటీ
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 17, రాబు డెట్టి వీధి, మదరాసు.

Regd. No. M. 1118

నంపుటం 47 సంచిక 101

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

301178

లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

సోమవారం 11-7-1960 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కేంద్రసిబ్బందిసమ్మె నెదుర్కొనడానికి రాష్ట్రంలో విపులసన్నాహాలు

పరిస్థితి అనుక్షణ పరిశీలనకు మంత్రులతో ఉపసంఘం ఏర్పాటు

కేంద్ర సంస్థలకు సాయుధ పోలీస్ కాపలా: సమ్మె బాధ్యతారహితమని ముఖ్యమంత్రి

హైదరాబాద్, జులై 10: కేంద్రప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను ఎదుర్కొనుటకు అవసరమైన ఏర్పాట్లు అన్నీ నేడు జరిగిన ఉన్నతోద్యోగుల సమావేశంలో ఖరారు అయినాయి.

ఈ సమాచారాన్ని కేంద్రప్రభుత్వ సీనియర్ ఉద్యోగులు ముగ్గురు, కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ రంగనాథన్, యూనియన్ పోలీసుకు చెందిన శ్రీయుతులు సుబేదార్ మేజర్ హాజరైనారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి, సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ హైదరీ, పోస్టు మాస్టరుజనరలు శ్రీ పి. సి. గుప్తా, కార్మిక ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు కొందరు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలకు, ఇతర కీలక స్థానాలకు సాయుధ పోలీసురక్షణ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

మంత్రివర్గంచే ఉపసంఘం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము సమావేశము జులై 11 నుండి ప్రారంభం కానున్న కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మెను అనుక్షణ గమనించే నిమిత్తము ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ పి. రంగారెడ్డిగార్లతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్ కూడ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సంకల్పమును తీవ్రంగా నిరసిస్తూ ఒక తీర్మానం చేశారు.

సమ్మెను ఎదుర్కొనే సందర్భమున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే చర్యలను సమర్థించుటకు ఆ తీర్మానం ద్వారా సంసిద్ధత తెలిపారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, జులై 10: జాతి యావత్తూ దారిద్ర్య నిర్మూలనకోసము నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై వున్న తరుణంలో కేంద్రప్రభుత్వఉద్యోగులు సమ్మెను సంకల్పించటం బాధ్యతారహితము అజాతీయమైన చర్య అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అన్నారు.

ప్రభుత్వ దృక్పథాన్ని, చర్యలను తమర్థించేనిమిత్తము జంటనగరాల మేయర్లు నిన్న సాయంత్రం జూబ్లీహాల్లో సభ ఏర్పాటుచేశారు.

ఈ సభలో మాట్లాడుతూ ఉద్యోగుల గొంతెమ్మకోర్కెలను ఆమోదిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ అణగారిపోతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

"చేతనసంఘం సిఫార్సుల ననుసరించి జీతాలు చెల్లించుటకు అంగీకరించిన మొత్తానికి అదనముగా తృతీయ ప్రణాళికా కాలంలో రు 540 కోట్లు చెల్లించవలసి వస్తుంది. అంటే ప్రణాళికా పథకాలను చాలా భాగము కత్తిరించవలసి వస్తుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలనూ ఇమోదించి, అమలు జరిపితే భావితరాలవారి ఆశలన్నీ నిరాశలైపోతాయి" అని శ్రీ సంజీవయ్య అన్నారు.

గుంటూరులో ఏర్పాట్లు

గుంటూరు, జులై 9: నేటి సాయంత్రం కలెక్టరు శ్రీ ఎస్. పద్మనాభన్ నేతృత్వంలో, రాష్ట్రప్రభుత్వోద్యోగుల సమావేశం జరిగింది. కలెక్టరు శ్రీ యం. వి. హనీఫ్ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వివిధ సంఘాలకు సంబంధించిన అనధికార ప్రముఖులు కూడా సమావేశానికి హాజరయ్యారు. సమ్మె జరిగేపక్షంలో అవసరమైన ఏర్పాట్ల పథకం ఈ సమావేశం తయారుచేసింది.

గుంటూరు జిల్లాలోని గుంటూరు, తెనాలి, బాపట్ల, నరసరావుపేట మున్సిపాలిటీలు మాత్రము పని చేస్తుంది. హెడ్ పోస్టాఫీసులో మాత్రమే డెలివరీలు, క్లియరెన్సు జరుగుతుంది గనుక ప్రజలకు అసౌకర్యము, అందోళనలు కలుగుతున్నవి.

పోస్టాఫీసు సూపరింటెండెంటు శ్రీ ఖాన్ పరిస్థితి మెరుగయితే ఎక్కువ పోస్టాఫీసులు, మంచి వసతులు ప్రజలకు కల్పించబడతాయని హామీ నిచ్చారు. టెలిఫోను డిపార్టుమెంటు అసౌకర్యము కల్గించకుండా పని చేస్తుంది.

రైల్వేవారు సమ్మెలో పాల్గొంటే రవాణా సౌకర్యాలు ఆగిపోయి చక్కెర, గోధుమల సరఫరాలు నిలచిపోతవని కలెక్టరు ఆందోళన వెలిబుచ్చారు.

న్యాయవాదుల సంఘం, బాలభట సంఘం, కాంగ్రెసు కమిటీ, వాణిజ్య మండలుల సభ్యులు సమ్మె జరిగితే ప్రభుత్వంతో సహకరించి పనిచేస్తామని హామినిచ్చారు. విద్యాసంస్థాధికారులు విద్యార్థుల సేవను ఉపయోగించుకోవలసిందిగా కోరారు. అత్యావసరమైతే వీరి సహకారాన్ని కోరుతామని కలెక్టరు చెప్పారు. ఆయా డిపార్టుమెంటులశాఖల లోని పనులను సరిచూచేందుకు 15మంది గల ఒక సంఘం ఏర్పరచబడనైంది. ఈ కమిటీకి శ్రీ బాలయ్య (యం. యల్. ఎ.) అధ్యక్షుడు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసర్ శ్రీ యన్. వీరరాఘవయ్య కమిటీ కార్యదర్శి. కేంద్ర ఎక్సైజు, రైల్వే డిపార్టుమెంటులు సమ్మెలో పాల్గొనే పని తెలుస్తున్నది.

ఉయ్యూరు, చల్లపల్లి, బోధన్‌లనుండి తగినంత చెక్కెర, గోధుమ కోటాలను పొందేందుకు ప్రయత్నం చేస్తానని హామినిచ్చారు.

తగురుతూ ఏర్పాట్లు చేయబడినవి పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పొన్నయ్య చెప్పారు.

శ్రీ శంభు ప్రసాద్

మద్రాసు, జులై 10: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శిఖలెంక శంభుప్రసాద్ నేటిమధ్యాహ్నం విమానంలో హైదరాబాదుకు వెళ్లారు. శాసన పరిషత్తు సభ్యులుగా శేషు ఉన్నయం ప్రమాణ వచనం స్వీకరిస్తారు.

కౌలుదారీ బిల్లుపై మంత్రుల విభేదాలు

దేవాలయ భూములను చేర్చరాదని కొందరి ఆక్షేపణ

హైదరాబాద్, జులై 10: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నిన్న సచివాలయంలో సమావేశమై ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లును చర్చించారు. సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు.

దేవాలయాల భూములను చట్టమునుండి మినహాయించాలని కొంతమంది మంత్రులు పట్టుదలగా వున్నట్లు తెలుస్తున్నది.

బిలునుండి దేవాలయ భూములను మినహాయించటం వ్యక్తిగతముగా తమకు ఇష్టంలేక పోయినప్పటికి సెలెక్టుకమిటీ దశలో సవరణలన్నింటిని పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నట్లు కూడా చెపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పక్షము శాసనసభలోని కమిటీ గదిలో పార్టీ నాయకుడు శ్రీ సంజీవయ్య అధ్యక్షతన సమావేశమై కౌలుదారీ బిల్లును పరిశీలించారు. కొంతసేపు అయినతరువాత పక్షము ఉప ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

ముసాయిదా బిల్లు ప్రకారము కౌలుదారు భూస్వామికి చెల్లించవలసిన మక్తాను సాగుబడి సౌకర్యాలువున్న భూములకే మొత్తము పంటలో 25%, సాగుబడి సౌకర్యాలేని, యేతాను సాగు భూములయితే మొత్తము పంటలో 20% గ నిర్ణయించారు. నీటి నాణ్యత, లభ్యతలు, నూతులు, బోరులు, మార్పిడి ఖర్చులను భరించాలి. నీటి తీరువాలో సహా ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకు కట్టవలసిన బకాయిలు గుమువలను భూస్వామే చెల్లించాల్సివుంటుంది.

ఉపముఖ్యమంత్రి బిల్లులోని మరతులను వివరించి బిల్లును జులై 15-న శాసనసభలో ప్రతిపాదించనున్నారని తెలుస్తున్నది. సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపనున్నారు.

నిన్న సాయంత్రం సమావేశమైన కాంగ్రెసు సభ్యులు పాల్గొన్నవారిలో అనేకమంది కౌలు పరిధినుండి జీవాలయాలకు చెందిన భూములను మినహాయించాలనీ, కొంతమంది ఎల్లాంటి మినహాయింపులు వుండకూడదనీ వాదించినట్లు తెలుస్తున్నది. మరల సోమవారం సాయంత్రం సమావేశమై చర్చను కొనసాగించాలని నిశ్చయించారు.

ఉత్సవాలలో నదులపై పడవల నిర్వహణ బాధ్యత

దేవాదాయశాఖ వహించాలని తంగెడ ప్రమాదం దర్యాప్తు సంఘం సిఫార్సు

హైదరాబాద్, జులై 10: పడవలు బల్లకట్టులపై ప్రయాణభద్రతకు కొత్తగా ఒక శాసనము చేయాలని తంగెడ పడవ ప్రమాదముగూర్చి విచారించిన సంఘము సిఫార్సుచేశారు. ఈసంఘం తమ నివేదికను నిన్న ప్రభుత్వానికి అందజేశారు.

కృష్ణానదిమీద తంగెడవద్ద బరువు ఎక్కువై పడవ మునిగి 87 మంది యాత్రికులు మరణించిన సంగతి తెలిసిందే.

ఉత్సవసమయాల్లో వివిధశాఖల విధుల సమన్వయబాధ్యతను ధర్మాదాయ శాఖ స్వీకరించాలని సిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది. నదీతీరములలో పున్న దేవాలయ పుత్సవాలసమయంలో పడవల ఏర్పాటు బాధ్యతను ధర్మాదాయాల శాఖ వహించాలని సంఘం వారు అభిప్రాయపడ్డారు. పడవ రవాణాను జాతీయంచేసే విషయాన్ని పరిశీలించాలన్నారు.

నదులమీద తిరిగేపడవలను రిజిస్టరు చేసి ప్రయివేటు పడవలను తీసివేయాలనికూడా విచారణ సంఘంవారు సూచించారు.

రైలు ఇంజన్ చోరీ!

కరాచీ, జులై 10: తూర్పుపాకిస్తాన్‌లోని ప్రభుత్వ కర్మాగారంలో మరమ్మతులకోసం తెచ్చిన ఒక పెద్ద రైల్వే ఇంజన్ కనిపించటంలేదని తెలిసింది. అసాధారణమైన ఈ దొంగతనాన్ని గూర్చి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ కర్మాగారం తూర్పు పాకిస్తాన్‌లోని పంచాలీస్ వద్ద ఉన్నది. అక్కడనుంచి ఇంజన్ ఈవారంలో దొంగిలింపబడింది.

15 గోజల క్రితం మరమ్మతుల కోసం ఇంజన్‌ను ఒక షెడ్‌లో ఉంచినట్లు పోలీసులకు వచ్చిన ఫిర్యాదువల్ల తెలుస్తోంది. ఈవారం ప్రారంభంలో ఒక మెకానిక్ ఇంజన్ "అదృశ్యం" అయిందని సెక్షన్ అధికారికి తెల్పారు. ఆ అధికారి పోలీసులకు తెలియజేశాడు.

ఆత్మహత్యకు దారితీసిన ప్రపంచ ప్రళయం

కోర్మయూర్, జులై 10: జులై 14 న ప్రపంచ ప్రళయం వస్తుందన్న ఇటాలియన్ యోగులను నిర్బంధంలో ఉంచవలసిందిగా కోరుతూ చాలామంది పౌరులు ఇటాలియన్ దిన పత్రికలకు లేఖలు వ్రాశారు. వారు ఈ యోగులను "పిచ్చిమనుషులుకూడా" గా పేర్కొన్నారు.

ఒక ఇటాలియన్ యువకుడు ఈ యోగులమాట నమ్ముకొని ఆత్మహత్యచేసుకున్నాడు. "కోర్మయూర్ యోగులు ఊహించిన జులై 14 ప్రళయంలో కష్టపడి చనిపోయేందుకంటే నా అంతట నేనే చనిపోవటం నాకిష్టం" అని చీటీ వ్రాసిపెట్టాడా యువకుడు.

అణుశక్తి అస్త్రాల ప్రేలుడు, భూకంపాలు వచ్చి జులై 14 సాయంత్రం 7-5 గంటలకు ప్రపంచం అంతమవుతుందని ఈ యోగులు పేర్కొన్నారు.

ఈ ప్రళయంనుండి తప్పించుకొనేందుకు ఈ యోగులు ఒక భవనంలో దాక్కున్నారు.

న్యూఢిల్లీ, జులై 9: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈనెల 13న బయలుదేరి హైదరాబాద్ వెళ్ళవలసి వుంది కాని కేంద్ర ప్రభుత్వి సిబ్బంది సమ్మె విరమింపు మూలంగా వారు ఈ ప్రయాణాన్ని 20-వ తేదీకి వాయిదా వేసుకొన్నట్లు తెలిసింది.

సెంట్రల్ రైల్వేలో ఏర్పాట్లు

హైదరాబాద్, జులై 10: సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంటు ఈ క్రింది ప్రకటన చేశారు!

"జులై 11 వ తేదీ అర్ధరాత్రినుండి రైల్వేలో సమ్మె ప్రారంభమయ్యే యెడల రైళ్ళలో పనిచేసే సిబ్బంది రాకనుబట్టి ప్రయాణసౌకర్యాలు ఆధారపడి వుంటాయి. ప్రయాణీకులు, సరకుల అత్యావసర రవాణాకు, బొగ్గు, ఆహారధాన్యాలు, నూనె మొదలయిన ప్రధానమైన వస్తువుల సరఫరాలు కొనసాగుటకు అవసరమైన రైళ్లను నడుపుటకు సిబ్బంది లభ్యమానతకు అనుగుణముగా నడుపుతాము.

'క్యూబాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని సహించం'

క్రుశ్చేవ్ బెదరింపులకు ఐసెన్‌హోవర్ సమాధానం

న్యూయార్కు (రోడ్ దీవి), జులై 10: క్యూబాలో అంతర్జాతీయ కమ్యూనిజం కనుసన్నలలో మెలగే ప్రభుత్వం ఏర్పడడాన్ని అమెరికా సహించదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు ఇక్కడ చెప్పారు.

"పాశ్చాత్యరాజ్యాల వ్యవహారాలలో, ఒక పరాయిదేశం, అంతర్జాతీయ కమ్యూనిజం జోక్యం కలిగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సోవియట్ ప్రధానిప్రకటనవల్ల ద్యోతకమవుతోంది. ఇతరదేశాల ప్రజలను అసంఖ్యాకంగా, బానిసలుగా తయారుచేసిన సోవియట్ సామ్రాజ్యవాదం చరిత్రను దృష్టిలో వుంచుకొని చూచినట్లయితే, ఒక అమెరికా రాజ్యాన్ని సోవియట్ యూనియన్ సంరక్షిస్తున్నట్లుగా శ్రీ కృశ్చేవ్ చిత్రించటంలో విచిత్రంగా కనిపిస్తుంది అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

క్యూబా వ్యవహారాలలో జోక్యం కలిగించుకునేందుకు అమెరికా సాహసిస్తే, రాకెట్లు ప్రయోగించగలమని శ్రీ కృశ్చేవ్ చేసిన బెదరింపును గూర్చి తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ అధ్యక్షుడు పై ప్రకటన చేశారు.

ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది. "క్యూబాలో కాస్ట్రో ప్రభుత్వాన్ని పూర్తిగా జలధర దగలమని వాగ్దానం చేస్తూ, శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటనవల్ల రెండు విషయాలు తెలుస్తున్నాయి. సోవియట్ యూనియన్, క్యూబా ప్రభుత్వాలమధ్య అభివృద్ధిచెందిన సన్నిహితసంబంధాల ప్రాముఖ్యాన్ని ఈ ప్రకటన తెల్పుతోంది. అంతేకాక పాశ్చాత్య భూభాగంలో రష్యాకు సమకూరవలసిన ప్రయోజనాలు ఏమిటో కూడా తెలియస్తోంది.

"రియోసాంధి మొదలు, ఇప్పటివరకు అనేక సందర్భాలలో అమెరికా రాజ్యాలు అన్నికూడా ఇలాంటిజోక్యాన్ని వ్యతిరేకిస్తూవచ్చాయి. శ్రీ కృశ్చేవ్ బెదరింపులకు భయపడి అమెరికా తన బాధ్యతలను విడనాడదు. అంతేకాక లోగడ కుదుర్చుకున్న ఒప్పందాల ననుసరించి అమెరికా, అంతర్జాతీయ కమ్యూనిజం ఒద్దికలోఉండే ప్రభుత్వం క్యూబాలో ఏర్పడటానికి అనుమతించదు."

విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌తో పెక్కుతడవలు టెలిఫోనులో సమాలోచనలు జరిపిన అనంతరం శ్రీ ఐసెన్‌హోవర్ ఈ ప్రకటనచేశారు.

రష్యా రాకెట్లతో క్యూబా రక్షణ

ఐక్కు క్రుశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, జులై 9. క్యూబా వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలని అమెరికాను సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేడు హెచ్చరించి, అవసరమైతే క్యూబా వహాయానికి సోవియట్ రాకెట్లను వినియోగించగలమని స్పష్టపరిచారు

క్రెమ్లిన్‌లో అఖిలరష్యా ఉపాధ్యాయుల మహాసభలో శ్రీ కృశ్చేవ్ ప్రసంగిస్తూ 8,000 మైళ్ళ దూరంలోగల గుండుమందినికూడా కొట్టగల శక్తి రష్యన్ రాకెట్లకు వచ్చినదని మొన్నటి పసిఫిక్ పరిశోధనలు తెల్పిన విషయాన్ని అమెరికా రక్షణ దళాలవారు గ్రహించి దనువన్నారు.

సహేతుకంగాకాక సమరంద్వారా సమస్యలు తేల్చుకోదలచిన వారు యిదిహెచ్చరికగా గుర్తించదగునని హెచ్చరించేశారు. క్యూబాకు సోవియట్ శిక్షణ దళాలు సహాయపడగలవని కూడా అన్నారు.

క్యూబాపై ఆర్థికదిగ్బంధం ప్రయోగిస్తే దానిని ఛేదించడానికి రష్యా సహాయం చేస్తుందని, కాగా క్యూబా స్వాతంత్ర్యత్యాగం రక్షణకు యావచ్ఛక్తిని వినియోగిస్తుందని విశదపరిచారు. రష్యన్ రాకెట్లకు అమెరికా దూరంగా లేదన్నారు.

నాడు సూయెజ్, జోరాన్, లెబనాన్ వివాదాలసమయంలో రష్యాచేసిన హెచ్చరికను శ్రీ కృశ్చేవ్ హెచ్చరిక పోలివున్నదని పరిపాలకులు అభిప్రాయపడుతున్నారు. ఉత్తర ఇటలీలో అమెరికా స్థావరాలులేవని రుజువుచేస్తే, ఉన్నవిశేషాలను ప్రకటించినందుకు క్షమాపణకోరగలనని శ్రీ కృశ్చేవ్ ప్రకటించారు.

అమెరికా సమాధానం

వాషింగ్టన్, జులై 9: సోవియట్ ప్రధాని బెదరింపులకు లొంగి అమెరికా తనవిధానాలను మార్చుకోబోదని అమెరికానిజేళాంగశాఖ ఉపమంత్రి శ్రీ డగ్లస్ డిల్లన్ నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గూడ్సుబండికి ప్రమాదం

మిర్యాలగూడ, జులై 9: అవనీశ్వరం - కొటారకొండ స్టేషన్లమధ్య ఈ ఉదయం 4 గూడ్సుబండి పెట్రోలు పట్టాలు తప్పినది. ఆ లైనులో రైలు కమిట్లు మరలవేస్తున్నాగు. అందువల్ల రైళ్లు అలస్యంగా నడుస్తున్నవి అని వార్తలు తెల్పుతున్నవి.

జంటనగరాల కార్పొరేషన్ల విలీనం

మునిసాయిదాబిల్లు ప్రకటన

హైదరాబాద్, జులై 10: హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు రెంటికీ కలిపి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే ఉద్దేశ్యముతో ప్రభుత్వం 1956 సంవత్సరపు మునిసిపలు కార్పొరేషనుల చట్టమునకు సవరణ బిల్లును ప్రకటించారు.

"గెజెటు ప్రకటనలో ఉదహరించే పరతులుకు లోబడి హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలకు రెంటికీ కలిపి హైదరాబాద్‌కు ఒకే కార్పొరేషన్ ఏర్పాటుచేసే అవకాశము 1956 సంవత్సరపు మునిసిపలు కార్పొరేషన్ చట్టములో అవకాశం వుంది. ఈ రెండు నగరాల శ్రేయస్సు దృష్ట్యా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయగలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. పురపాలన సమర్థముగా సాగి పౌరులకు సౌకర్యాలు అధికము చేయుటకు వెంటనే ఒకే కార్పొరేషన్ ఏర్పాటుచేయటం అవసరమని ప్రభుత్వమువారు భావిస్తున్నారు. ఇందు నిమిత్తము హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషన్‌ల చట్టమును సవరించటం అవసరం" అని బిల్లు ఉద్దేశ్యాలు, కారణాలలో తెలియజేశారు.

రష్యా చమురుశుద్ధికి భారతలోని విదేశ కంపెనీల తిరస్కృతి

సోవియట్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోరాదని ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 9: సోవియట్ యూనియన్ నుంచి క్రూడ్ ఆయిల్‌ను భారత దిగుమతి చేసుకొనే అవకాశం లేదని తెలుస్తున్నది. భారత్‌లోని బర్మాషెల్, స్టాన్‌వాక్, కాల్టెక్స్ పెట్రోలుశుద్ధి కర్మాగారాలు రష్యా క్రూడ్ ఆయిల్‌ను పరిశుద్ధం చేసేందుకు నిరాకరించినవని తెలుపడినవార్తలు గురించి కేంద్ర ఇంధనం, గనులశాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయాను విలేఖరులు ప్రశ్నించగా ఈ "వివాదం"లో కలగనుదించవలదని కోరారు.

తమ యిష్టం వచ్చినచోటనుంచి మన విదేశీ కంపెనీలవారు క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవచ్చునని వాదిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇది తమకు భారతప్రభుత్వం హామీ యిచ్చినందువల్లనే తాము చమురుశుద్ధి కర్మాగారాలను భారత్‌లో నెలకొల్పామని క్యూబాలోకూడా రష్యా చమురును శుద్ధిచేయుటకు తాము ముట్టుకోలేదని, తమ కంపెనీలను కూడా కంపెనీలవారు భారత ప్రభుత్వానికి చెప్పవారట.

నిర్బంధంపెట్టే ఉద్దేశం లేకపోయినా రష్యా క్రూడ్ ఆయిల్‌ను శుద్ధిచేస్తేనే భారతకు ప్రయోజనకరమని, రష్యా నుంచి చౌకగానే కొనగలిగినట్లయితే పెట్రోలుశుద్ధి కర్మాగారాలు క్రూడ్ ఆయిల్‌ను లభిస్తున్నదని భారత ప్రభుత్వం విదేశకంపెనీలకు వివరించినట్లు తెలుస్తున్నది. సోవియట్ క్రూడ్ ఆయిల్ వల్ల తమకు విదేశద్రవ్యం జోరెంత కలిగిస్తుందని చెప్పిందటకూడా.

రష్యానుంచి డీజిల్ ఆయిల్, కొనసిన దిగుమతి చేసుకోడానికి ఉభయ దేశాలమధ్య త్వరలోనే ఒప్పందపడక నికి అయుఱలదని తెలుస్తున్నది.

నదిలో బస్సుపడి 30 మంది మునక

భోపాల్, జులై 9: గత సాయంత్రం మధ్యప్రదేశ్‌లో బస్సు 'మిర్గా' నదిలో పడినందున 30 మంది మునిగిపోయారని నేటి రాత్రి అధికార ప్రకటన తెల్పుతున్నది.

ఖిండ్ జిల్లాలోని లహార్-భూన్సీ రోడ్డులో మిర్గా నది పుష్కరి సబ్-డివిజనల్ ఆఫీసరు. పోలీసు సూపరింటెండెంటు ఖిండ్ నుండి ప్రమాద స్థలానికి బయలుదేరారు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
Camel (BRAND) EUCALYPTUS OIL IP
అది కల్తీ లేనిది
C.I.TG

కైరోకు శ్రీ దేశాయ్ ఆగమనం

అరబ్ రిపబ్లిక్‌లో 4 రోజుల పర్యటన

కైరో, జూలై 9: భారత ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ మూడోరోజు కైరోకు చేరుకున్నారు.

విమానాశ్రయంలో అరబ్ రిపబ్లిక్ ఆర్థికాధికారులు శ్రీ దేశాయ్‌కి స్వాగతం పలికారు. శ్రీ దేశాయ్ అరబ్ రిపబ్లిక్ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ అబ్దుల్ మోనీమ్ తో కలసి భారత-అరబ్ రిపబ్లిక్ ఆర్థిక సహకారమే పై సంప్రతించారు.

శ్రీ దేశాయ్ గౌరవార్థం భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న రాత్రి ఇచ్చిన విందులో శ్రీ దేశాయ్ శ్రీ కె. సుబ్బారావుతో సంప్రతించారు. ఉదయం విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ ఫౌజీని కలుసుకున్నారు. తరువాత గిజా లోని చారిత్రక విశేషాలను చూచేందుకు వెళ్ళారు.

అరబ్ రిపబ్లిక్‌లో శ్రీ దేశాయ్ 4 రోజులు పర్యటిస్తారు. అరబ్ రిపబ్లిక్ జనరల్ కాంగ్రెసు జాతీయ సంఘం ఆహ్వానమే మేరకు శ్రీ దేశాయ్ నేటి రాత్రి బోయరవుతారు. శ్రీ నాసర్ సమావేశానికి ప్రారంభం జరుగుతాయి.

శ్రీ దేశాయ్ రష్యాలో 10 రోజులు పర్యటించారు. మాస్కో, లెనిన్‌గ్రాడ్, స్టాలిన్‌గ్రాడ్, కాకు మొదలైన ముఖ్య పట్టణాలను శ్రీ దేశాయ్ సందర్శించారు. ఈ పర్యటన ఏర్పాటు చేయడం అభిజ్ఞ వర్గాలు అభిప్రాయపడ్డారు. భారత-రష్యా ఆర్థిక సహకారమే పై సంప్రతించారు.

భారత సంచార ప్రణాళికలకు సూత్రీకరణ శ్రీ దేశాయ్, శ్రీ కృష్ణచేవ్, మికోయన్, తక్కిన రష్యా అధికారులతో చర్చించారు. ఇదివరకే రష్యా సహాయము చేస్తామని అర్థిక సహాయంకోరారు. ఈ పర్యటన ఏర్పాటు కాలేదని, ఇప్పటికీ ఆశలు వదలనవి, అమలుపరచబోయే ప్రణాళికలకు రష్యావారికి తెలియజేశారు. ఈ పర్యటన ఏర్పాటు లేయబడి ఉండక పోయినట్లు అభిజ్ఞ వర్గాలవారి తెలుపు.

భవిష్యత్‌లో భారత దేశానికి రష్యా సహాయం చేస్తుందని భావిస్తున్నారు. 10 రోజుల పర్యటనలో రష్యావారు చూపిన ఆదరణకు దేశాలు ప్రభుత్వాలు సంతృప్తి పొందాయి.

ఆర్థిక వ్యవహారాల ప్రధానాధికారి శ్రీ వి. కె. నెహ్రూ అండ్రేకు మాస్కో నుండి బయలుదేరారు.

మీ సంగ్రహ ప్రకటనలకు ఫోన్ నెం: 2544 ద్వారా వివరములు తెలిసికొనండి లేక మేనేజరు, ఆంధ్రపత్రిక, నెం.7, తంబుచెట్టివీధి, మద్రాసు-1 వారిని కలుసుకోగలరు.

కావలెను! ఆంధ్ర మొదలియార్లలోనున్న కాపులకు కుల పరిచయ పత్రికలు అవసరము. ఆసక్తి గలవారు తెలియజేయగలరు. ప్రీమియర్ అడ్వర్టైజింగ్ కంపెనీ, మద్రాసు. (వ. ఇం.)

DIPLOMA FREE

పోస్టుద్వారా హోమియోపతి శిక్షణ పొందండి. M.sc. (హోమియో) డిప్లొమా ఉచితం. ప్రాస్పెక్టస్ ఉచితం. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

Indo Homoea Institute, Gol Bagh (H-12) Amritsar.

నూర్‌మహల్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన రకాలు అందరికీ అందుబాటులో ధరలు

నూర్‌మహల్ సిల్క్ హౌస్, మద్రాసు.

కావలెను

ఇద్దరు సర్టిఫైడ్ కాయిలర్ ఆపరేటర్లు-ఫిట్టర్ మెన్ కావలెను. వీరికి బ్రిటానియా హోటిజాంటల్ టుబ్యులర్ కాయిలర్ పనియందు తగిన అనుభవము ఉండవలెను. అనుభవ ధృవపత్రములతో శుక్రవారంనాడు తప్ప మిగతా దినములలో రోజువారీ 1960 జూలై 20 తేదీలోగా ఇంటర్వ్యూకు రావలెను.

టి. కె. కె. లిమిటెడ్, సెంట్రల్ వర్క్సు, తిరువళ్ళూరు, మద్రాసు-19

హెమోలైట్

పిస్టన్ రైనరులు మరియు పిస్టన్ రింగులు

సిగిల్ ఇండియా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 2/1, లింగచెట్టి వీధి, మద్రాసు-1

ఫీడర్ పెట్రోల్, కిరోసిన్ ఇంజిన్‌లకు ఫీడర్ మరియు కార్బురేటర్ లేకుండా ఉపయోగపడేవి.

క్రీడారంగం

కృష్ణన్, నరేష్ కుమార్‌ల ఓటమి

స్వీడిష్ టెన్నిస్ పోటీలలో

బాస్టాడ్ (స్వీడన్), జూలై 10: నిన్న నిర్వహించిన స్వీడిష్ అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల డబుల్స్ క్వార్టర్ ఫైనల్సులో భారత ఆటగాళ్ళు శ్రీ రామనాథన్ కృష్ణన్, శ్రీ ఎ. నరేష్ కుమార్‌లను అమ్యూస్టి వార్ట్స్, భర్ మెక్లీ అనే అమెరికన్ ఆటగాళ్ళు సరాసరి సెట్లతో ఓడించారు.

స్కోర్లు 6-0, 6-8, 6-8 గేములు.

సింగిల్స్ పోటీలలో శ్రీ కృష్ణన్ శ్రీ హుమంకేను (జర్మనీ) 6-3, 2-6, 6-4, 8-6, 6-8 గేములతో ఓడించి సెమి ఫైనల్సు చేరుకొన్నారు.

కాశ్మీర్‌కు సైకిలుపై యాత్ర

హైదరాబాద్ యువకునిప్రజ్ఞ

హైదరాబాద్, జూలై 9: హైదరాబాద్ నుంచి కాశ్మీర్‌కు సైకిలుపై వెళ్లి వచ్చిన సి. జాన్‌రాయన్ అనే 25 వసంత వత్సరాల వయస్కుడు అమీర్‌పేట నివాసి నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ సైకిల్ పై ఐరోపాయాత్రకు సయనం కానున్నట్లు వెల్లడించారు.

శ్రీ జాన్‌రాయన్ గత ఏప్రిల్ 30 వ తేదీన హైదరాబాద్ నుంచి సైకిల్ పై బయలుదేరారు. హైదరాబాద్ నుంచి పలు కార్పొరేషన్ కమిషనర్ ఇతర పెద్దలు ఆయనకు వీడ్కోలు యిచ్చారు.

శ్రీ జాన్‌రాయన్ పూనా, బొంబాయి, నాసిక్, ఇండోర్, గ్వాలియర్, ఆగ్రా, ఢిల్లీ, అంబాలా, పఠాన్‌కోట్‌లమీదుగా కాశ్మీర్‌కు వెళ్ళారు. ఢిల్లీలో రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌ను కలుసుకొన్నారు. మే 11 వ శ్రీనగర్ చేరుకొన్నారు.

27 వ తిరిగి కాశ్మీర్ నుంచి బయలుదేరి జూన్ 80వ తేదీన హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

ఈ ప్రయాణానికి మొత్తంమీద రెండు నెలల 28 రోజులు తీసుకొన్నారు. మధ్యమధ్య నిరామం తీసుకొని 47 కిలోమీటర్లు సైకిల్ త్రొక్కారు.

అన్నింగ్స్ ఓటమి తప్పిన వైనం

దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఓపెన్ ప్రతిభ

బాటింగ్ హాయ్, జూలై 9: సెంట్ బిడ్డిల్స్ ఇంగ్లండు, దక్షిణాఫ్రికాలకు జరుగుతున్న మూడవ టెస్టు క్రికెట్ పోటీలో శ్రీ ఎస్. ఓపెన్ బ్యాటింగ్ ప్రతిభ తరిగా దక్షిణాఫ్రికాకు ఇన్నింగ్స్ ఓటమి తప్పింది. ఆయన 98 పరుగులు చేశారు. ఏడవ వికెట్ జంటఅయిన ఓపెన్, బాయిటేలు కలసి 109 పరుగులు గానించారు.

మొదటి ఇన్నింగ్స్‌లో 199పరుగులు చేసుకుంటే రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన దక్షిణాఫ్రికా నేడు మూడవ రోజున 247 పరుగులకు "ఆల్ ఔట్" అయినది. అప్పటికి బోటీకాలం యింకా 28 నిమిషాలు వుంది. ఇంగ్లండు మరుమూలల విజయానికి 49 పరుగులు అవసరమై వున్నవి. మూడవ రోజు ఆట ఆధరుచేసేసరికి ఇంగ్లండు రెండవ ఇన్నింగ్స్‌లో ఎట్టి నష్టం లేకుండా 25 పరుగులు చేసింది. ఇక విజయానికి 24 పరుగులు మాత్రమే అవసరమై వున్నవి.

స్కోర్ల సంగ్రహ స్వరూపమిది:

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్ 287.

దక్షిణాఫ్రికా: మొదటి ఇన్నింగ్స్ 88.

దక్షిణాఫ్రికా: రెండవ ఇన్నింగ్స్ 247.

(మొత్తం స్కోర్లు—45, ఓపెన్—98, బెయిట్—60; బ్రూయిన్ 77 పరుగులకు నాలుగువికెట్లు, స్కాట్ 71 పరుగులకు రెండువికెట్లు, మూర్ 86 పరుగులకు మూడువికెట్లు పడ్డవి చేశారు)

హైదరాబాద్ క్రికెట్ ఎన్నికసంఘం

హైదరాబాద్, జూలై 9: హైదరాబాద్ క్రికెట్ సంఘం క్రింది సెల్లక్ కమిటీని ఎన్నుకొన్నది.

త్రియంబకులు ఎస్. ఎక్స్. కాంట్రాక్టర్ (అధ్యక్షుడు), ఎ. గగన్‌కుమార్, కార్యదర్శి ఖన్నా, సి. పద్మనాభం.

పటౌడీకి ఆక్స్‌ఫర్డు జట్టు నాయకత్వం

ఆక్స్‌ఫర్డ్, జూలై 9: ఈ వారం లార్డ్స్‌లో విశ్వవిద్యాలయ జట్టులో ప్రథమంగా పాల్గొని సెంచరీచేసిన పటౌడీనవాబ్ (క్రికెట్‌లో అగ్రశ్రేణి చెందిన పటౌడీనవాబు మనూరు) వచ్చే సంవత్సరం ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం జట్టుకు నాయకత్వం వహిస్తారు.

ఆంధ్ర మహాసభ బాడ్మింటన్ పోటీలు

మద్రాసు, జూలై 9: నెన్నపురి ఆంధ్రమహాసభ బాడ్మింటన్ పోటీలు ఈ నెల 15 నుండి 17 వరకు జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ పేరు నమోదు చేసుకోవలెనని నిర్వాహకులు తెలిపారు.

చేవెళ్లలో రంగారెడ్డికి తులాభారం

హైదరాబాద్, జూలై 9: జిల్లా పర్యటనలో భాగంగా గురువారంనాడు హైదరాబాద్ జిల్లా చేవెళ్లలో ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిని తూ పాయంతో తులాభారం తూచారు. ప్రజల శ్రీ రంగారెడ్డికి స్వాగతమిచ్చి ఊరేగింపు జరిపారు.

ప్రజలు మొత్తం రు 18 వేలు వసూలుచేశారు కాని రంగారెడ్డిగారు 6,800 ల బరువు తూగారు.

ఉపముఖ్యమంత్రి మొత్తం అంతనూ దానంచేశారు. 7 వేలతో సర్దార్ నగర్‌లో పాఠశాలభవనమును, 5 వేలతో చేవెళ్లలో ప్రసూతి ఆస్పత్రిని నిర్మిస్తారు.

ఈ సందర్భమున పరిషత్ అధ్యక్షుడు డాక్టరు లక్ష్మీనరసయ్య అధ్యక్షతన జరిగినసభలో అనేకమంది శ్రీ రంగారెడ్డికి అభినందనలు తెలిపారు.

ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యము, ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేయు చూస్తానని రంగారెడ్డి చెప్పారు.

డాక్టరు నిజలింగరావు ఉపముఖ్యమంత్రికి రజత పేటికను బహూకరించారు.

మాదల కమ్యూనిస్టులు కాంగ్రెసులో చేరిక

పత్తెనపల్లి, జూలై 8: పత్తెనపల్లి నుండలములో కమ్యూనిస్టులకు బలమున్న మాదల గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులను శ్రీయుతులు జాగర్లమూడి వెంకటేశ్వరావు, జాగర్లమూడి సర్వయ్య రావిపాటి నాగయ్య, రావిపాటి అప్పయ్య, రావిపాటి కోటయ్య, కంచి లక్ష్మయ్య, పేకు ఆదంఖాన్, నల్లబోరు కోటిశ్వరరావు, చింతపల్లి నన్నయ్య మొదలువారు కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతం ఆచరణవిధానం దేశానికి అనర్థకరంగా వుందని తోచినందున పార్టీకి రాజీనామాఇచ్చి, కాంగ్రెసు సభ్యత్వం కోరుతూ విజ్ఞప్తిచేశారు. అదే గ్రామములోని కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులు 40 మంది శ్రీయుతులు రావిపాటి వెంకయ్య, గోగినేని కోటయ్య, యాదగిరి కాలకోటయ్యల నాయకత్వాన పార్టీతో తెగతెంపులు చేసికొని కాంగ్రెసు సభ్యత్వం కోరారు. పత్తెనపల్లి తాలూకా జనసంఘం అధ్యక్షుడు శ్రీ కమతం వెంకటరెడ్డి కూడా తమ పార్టీకి రాజీనామాయిచ్చి కాంగ్రెసు సభ్యత్వంకోరుతూ విజ్ఞప్తిపంపారు.

సంగ్రహ వార్తలు

ప్రపంచం ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలలోపాల్గొనే భారత జట్టుకోసం జూలై 18 వ తేదీన ప్రకటించనలమని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ జియాయుద్దీన్ తొమ్మిదవ తేదీన కలకత్తాలో ప్రకటించారు.

కొన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న రత్నం స్మారక జాతీయ టెన్నిస్ పోటీలలో తొమ్మిదవ తేదీన ఏ. టి. అరవిందన్, బాల్ బాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారు. నిన్న ఉదయం పథ అధ్యక్షులు శ్రీ కె. వి. సోమయాజులు పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రస్తుతం కడి డివిజన్ వారికి పోటీలు జరుగుతున్నవి.

ఒలింపిక్ హాకీ జట్టు

దక్షిణ భారతంలో ఎగ్జిబిషన్ పోటీలు

న్యూఢిల్లీ, జూలై 9: ప్రేగ్‌లో జరుగనున్న ఒలింపిక్ హాకీజట్టు నేడిక్కడకు వచ్చి ఈ. 10 వ తేదీన ప్రధాని నెహ్రూను వీరు కలుసుకొంటారు.

ఒలింపిక్ హాకీ జట్టు 15 వ తేదీన బెంగుళూరు చేరుకొంటారు. 18, 19 తేదీలలో బెంగుళూరులోను, 20 వ మద్రాసులోను ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొంటారు. 22, 23, 25 తేదీలలో సింహళంలో పోటీచేస్తారు. అక్కడ నుంచి బొంబాయికి తిరిగివచ్చి 28, 29 రాత్రి రోమ్‌కు బయలుదేరి వెడతారు.

1928 నుంచి హాకీ ఆటలో భారత్ (ప్రపంచం) ఒలింపిక్ ఛాంపియనులన్న విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

సంగ్రహ వార్తలు

ప్రపంచం ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలలోపాల్గొనే భారత జట్టుకోసం జూలై 18 వ తేదీన ప్రకటించనలమని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య గౌరవ కార్యదర్శి శ్రీ జియాయుద్దీన్ తొమ్మిదవ తేదీన కలకత్తాలో ప్రకటించారు.

కొన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న రత్నం స్మారక జాతీయ టెన్నిస్ పోటీలలో తొమ్మిదవ తేదీన ఏ. టి. అరవిందన్, బాల్ బాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారు. నిన్న ఉదయం పథ అధ్యక్షులు శ్రీ కె. వి. సోమయాజులు పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రస్తుతం కడి డివిజన్ వారికి పోటీలు జరుగుతున్నవి.

ఒలింపిక్ హాకీ జట్టు

దక్షిణ భారతంలో ఎగ్జిబిషన్ పోటీలు

న్యూఢిల్లీ, జూలై 9: ప్రేగ్‌లో జరుగనున్న ఒలింపిక్ హాకీజట్టు నేడిక్కడకు వచ్చి ఈ. 10 వ తేదీన ప్రధాని నెహ్రూను వీరు కలుసుకొంటారు.

ఒలింపిక్ హాకీ జట్టు 15 వ తేదీన బెంగుళూరు చేరుకొంటారు. 18, 19 తేదీలలో బెంగుళూరులోను, 20 వ మద్రాసులోను ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొంటారు. 22, 23, 25 తేదీలలో సింహళంలో పోటీచేస్తారు. అక్కడ నుంచి బొంబాయికి తిరిగివచ్చి 28, 29 రాత్రి రోమ్‌కు బయలుదేరి వెడతారు.

1928 నుంచి హాకీ ఆటలో భారత్ (ప్రపంచం) ఒలింపిక్ ఛాంపియనులన్న విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

మాదల కమ్యూనిస్టులు కాంగ్రెసులో చేరిక

పత్తెనపల్లి, జూలై 8: పత్తెనపల్లి నుండలములో కమ్యూనిస్టులకు బలమున్న మాదల గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులను శ్రీయుతులు జాగర్లమూడి వెంకటేశ్వరావు, జాగర్లమూడి సర్వయ్య రావిపాటి నాగయ్య, రావిపాటి అప్పయ్య, రావిపాటి కోటయ్య, కంచి లక్ష్మయ్య, పేకు ఆదంఖాన్, నల్లబోరు కోటిశ్వరరావు, చింతపల్లి నన్నయ్య మొదలువారు కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతం ఆచరణవిధానం దేశానికి అనర్థకరంగా వుందని తోచినందున పార్టీకి రాజీనామాఇచ్చి, కాంగ్రెసు సభ్యత్వం కోరుతూ విజ్ఞప్తిచేశారు. అదే గ్రామములోని కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరులు 40 మంది శ్రీయుతులు రావిపాటి వెంకయ్య, గోగినేని కోటయ్య, యాదగిరి కాలకోటయ్యల నాయకత్వాన పార్టీతో తెగతెంపులు చేసికొని కాంగ్రెసు సభ్యత్వం కోరారు. పత్తెనపల్లి తాలూకా జనసంఘం అధ్యక్షుడు శ్రీ కమతం వెంకటరెడ్డి కూడా తమ పార్టీకి రాజీనామాయిచ్చి కాంగ్రెసు సభ్యత్వంకోరుతూ విజ్ఞప్తిపంపారు.

ఆకాశవాణి

[వెలుగులో వార్తలు — ఉ: 7; సా: 1-50; సా: 7, ఆంధ్రంలో వార్తలు — ఉ: 8; సా: 1-30; రా: 9]

మంగళవారం, జూలై 12: హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడ కథ 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీలో వార్తలు 8-30 కవులు చాయ్ పోస్ట్ బాగ్: ఖయాల్ రాజేశ్వరి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము 1-00 ఆంధ్రోని మూర్ఛ్యూ: వయొలిన్ 1-15 కవులాచాయ్ పోస్ట్ బాగ్: ఖయాల్ గోడ్ పొరంగ్ 1-30 వాద్యగోష్ఠి 2-00 తనూలన్ చాయ్, హీరా చాయ్ బరోజేర్: తుమ్రి 2-10 ఉ. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 2-20 వాతావరణ సూచన.

సా॥ 3-45 ఉన్నత పాఠశాలలకు 6-00 ఫ్లానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 కన్నడ ప్రశ్నలు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సాహిత్యసందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము 8-00 శ్రోతల కోరిన పాటలు 8-30 ఆంధ్రోని మూర్ఛ్యూ: వయొలిన్ 8-45 కవులాచాయ్ పోస్ట్ బాగ్: ఖయాల్ మూల్ సూంజీ 9-15 ఉ. వా. 9-30 కిరాన్ కా సుందరీయా సంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ కథ.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ కథ 2-10 నాట్య సంగీత 2-30 ఎస్. శ్రీనివాసశర్మ: వయొలిన్ 2-50 వాతావరణ సూచన.

సా॥ 3-45 ఎ కథ.

(50.12 మీటర్లు)

6-00 ఎ కథ 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ కథ 7-45 శాస్త్రీయ సంగీతము 8-00 ఎ కథ 8-15 ఎస్. శ్రీనివాసశర్మ: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-15 సి. భువనేశ్వరరావు: వీణ 7-45 సంగీతశిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఆంధ్రోని మూర్ఛ్యూ: వయొలిన్ 1-15 కవులాచాయ్ పోస్ట్ బాగ్: ఖయాల్ గోడ్ పొరంగ్ 1-30 వాద్యగోష్ఠి 2-00 తనూలన్ చాయ్, హీరా చాయ్ బరోజేర్: తుమ్రి 2-10 ఉ. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 2-20 వాతావరణ సూచన.

సా॥ 3-45 ఉన్నత పాఠశాలలకు 6-00 ఫ్లానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 కన్నడ ప్రశ్నలు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సాహిత్యసందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము 8-00 శ్రోతల కోరిన పాటలు 8-30 ఆంధ్రోని మూర్ఛ్యూ: వయొలిన్ 8-45 కవులాచాయ్ పోస్ట్ బాగ్: ఖయాల్ మూల్ సూంజీ 9-15 ఉ. వా. 9-30 కిరాన్ కా సుందరీయా సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ కథ 7-15 సంగీత సుందరి 7-30 ఎ కథ.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (రేపటికు) 12-30 ఎ కథ 1 ఎ కథ 1-40 గానమంజరి 2 మధురగీతం 2-10 ఎ కథ.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 సాంఘిక సంగీతము 5-50 ఫ్లానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎ కథ 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 ఆర్. శీలామణి 7-15 గోటువాద్యం, వయొలిన్: నిలయ విద్వాంసులు 7-30 ప్రసంగము (తమిళము) (రేపుచ్చినుండి రిలే) 7-45 ఎ కథ 9-15 నాటిక (తమిళము) 9-30 సువర్ణసుందరి (రేడియో నాటిక పుస్తకము) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 సుదిప్పాడిల్‌కళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 ఎస్. కల్లాన్ 8 మధురగీతం.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలలకు 1 సుదిప్పాడిల్‌కళ్ 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 వ. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) 2.40 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎం. జి. ఎస్. మణి 6-5 ప్రాంతీయ వెయిదికళ్ 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 జి. కె. రాధాకృష్ణన్: వీణవాద్య 8 సంగీతమాల 9-15 హిందీ పాఠము 9-30 తిరుచ్చి వరి 9-50 ప్రసంగము (తమిళము) 10 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ కథ 7-15 సంగీత సుందరి 7-30 ఎ కథ.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (రేపటికు) 12-30 ఎ కథ 1 ఎ కథ 1-40 గానమంజరి 2 మధురగీతం 2-10 ఎ కథ.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 సాంఘిక సంగీతము 5-50 ఫ్లానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ఎ కథ 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 ఆర్. శీలామణి 7-15 గోటువాద్యం, వయొలిన్: నిలయ విద్వాంసులు 7-30 ప్రసంగము (తమిళము) (రేపుచ్చినుండి రిలే) 7-45 ఎ కథ 9-15 నాటిక (తమిళము) 9-30 సువర్ణసుందరి (రేడియో నాటిక పుస్తకము) 10 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాకినాడ పురపాలక సంఘం

ఛైర్మన్ పార్టీనుంచి ఎనిమిది మంది తీలిక

కాకినాడ, జూలై 1: అధ్యక్షుడు శ్రీ సుందర అప్పారావు అధ్యక్షతన నిన్నటి పాయంకాలం పురపాలక సంఘ సమావేశం జరిగింది. పౌరసత్వాన పొందిన మున్సిపల్ ప్రోగ్రెసివ్ పార్టీనుంచి ఎనమండుగురు కాన్సిలర్లు విడిపోయిన కారణంగా దీనికి కొంత ప్రాముఖ్యం వచ్చింది. శ్రీయుతులు భమిడిపాటి సత్యనారాయణ, తల్లాప్రగడ జగన్నాథరావు, తుల్లాడిస్వామి, పంకాయల శ్రీరామమూర్తి, పెంటపాటి వరసింహమూర్తి, చెక్కా వెంకట శ్రీరాములు రాయన సూర్యనారాయణ, శ్రీమతి వేమగంటి పాపాయమ్మగార్లు పౌరసత్వ పార్టీనుంచి రాజీనామాయిచ్చి కొత్త గ్రూపుగా ఏర్పడినారు. యిప్పుడు పురపాలక సంఘంలో పార్టీల బలాబలాలు పౌరసత్వ మ్యునిసిపల్ ప్రోగ్రెసివ్ పార్టీ 17 విడిపోయిన వారు 8; సి. పి. కె. రావు కమ్యూనిస్టు యూనిటీ సెంటరు 7, కమ్యూనిస్టుపార్టీ 4.

నిన్నటి సమావేశంలో 79 విషయాలు గల ఎజండా చర్చించబడింది. రెండు మూడు విషయాలతప్ప తక్కినవన్నీ కాన్సిల్ ఆమోదాన్ని పొందాయి. ముందటివార్డులో 4 వ బ్లాకుకు చెందిన ప్రయివేటుస్థలాన్ని తీసుకోవలసిందిగా కమిషనరుకు పెట్టిన నోటు పై చర్చ తీవ్రంగా జరిగింది. దీన్ని ప్రస్తుతానికి వాయిదా వేయాలని ప్రతిపక్షమూ చీలిపోయినవారూ కోరగా పౌరసత్వ పక్షమువారు దీనిని ఆమోదించాలని ప్రతిపాదించారు. దీనిపై వోటు తీసుకొనగా, 15 మంది, (పౌరసత్వకోలనికి) అనుకూలంగా 14 మంది వ్యతిరేకంగా వోటుచేశారు. ప్రతిపక్షం ప్రతిపాదన వీగిపోయింది.

పామర్రు కోట రైల్వే లెవల్ క్రాసింగుపద్ద ఫీడర్ బ్రిడ్జి కట్టుటకు, కొకినాడ మునిసిపాలిటీనుంచి, రూ 15,000 లు, కోరగా, బడ్జెట్టులో, దీనికి అవకాశంలేదంటూ, కమిషనరు పెట్టిన నోటుపై చర్చ జరిగింది. ప్రతిపక్షానికి చెందిన శ్రీ సి. రామచంద్రరావు, దీనిని వ్యతిరేకిస్తూ, ఆ బ్రిడ్జి కాకినాడ ప్రజలకుఉపయోగకరమనిన్నీ, కాన్సిలు సామ్యయివ్వాలని కోరారు. ఈ బాణాన్ని పౌరసత్వ పక్షంవారు కూడా బలపరిచారు. 1960-61 బడ్జెట్టులో రూ 15,000 లకు, అవకాశం కల్పించదలసిందిగా కోరుతూ, తీర్మానించారు. కుంకురువారి వీధిలోని మునిసిపల్ రోడ్డును, తమ సమీపయిందాలని ప్రయివేటువ్యక్తులు పెట్టు కున్న అర్జీని బలపరుస్తూ, పౌరసత్వ పక్షానికి చెందిన శ్రీ కిలిం నరసింహారెడ్డి, ప్రతిపాదించగా, కానిని, పౌరసత్వ పక్షంతో సహా, ప్రతిపక్షసభ్యులు, శ్రీకోటిపుచ్చారు. (స్వ. వి.)

అమలు జరగనివైద్య శాఖ ఉత్తరువులు

విశాఖ ఆసుపత్రి ఉద్యోగుల సభలో విమర్శ, తీర్మానం

విశాఖపట్టణం, జూలై 7: ఆంధ్రప్రదేశ్ ఆసుపత్రుల ఉద్యోగుల సంఘం ఆదేశం ప్రకారం విశాఖపట్టణంలోని మెడికల్ శాఖ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యాన "కార్మికుల విశిష్టసభ" జరిగింది. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సురయ్య అధ్యక్షతన సభలో ఈ సభలో ఇంగ్ జారీ ఆసుపత్రి, మెడికల్ కాలేజి, మెంటల్ ఆసుపత్రి, విక్టోరియా ఆస్పత్రి క్రాంచి సంఘాలు పాల్గొన్నాయి.

ప్రభుత్వమే యజమానిగా వున్న పరిశ్రమల్లో కాన్సు ఆమోదించిన సూత్రాలను, నిబంధనలను ప్రభుత్వం అమలు జరపకుండా ప్రయివేటు యజమానులు అని అమలు జరపాలని కోరడం సరైన పద్ధతి కానిది సభాధ్యక్షులు తన ప్రసంగంలో చెప్పారు. ఒడంబడికలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులు వున్నప్పుడు, ఎన్ని విజ్ఞప్తులు పంపుకున్నా ఫలితం లేనప్పుడు చట్టాలమీద విశ్వాసం ఎంత కాలం, ఎలా వుంటుందని ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీకరణ, క్రమబద్ధం కాగ రాలకు మూడు నెలలో పూర్తి చేస్తామని వాగ్దానంచేసి సంవత్సరమైనా ఇంత వరకు ఎలాంటి చర్య తీసుకోవడం కోచనీయ మన్నారు. ఈ ఏర్పాట్లు లేనందున పదేళ్ళు సంచి సర్వీసులో వున్నా ఇంక్రిమెంటు, సెలవులు సక్రమాలు లేక పెక్కు బాధలు అనుభవిస్తున్నారు రన్నారు. మెడికల్ కాలేజీలో ఇంకవరకు 50% వరకు కాంట్రాక్టు ఉద్యోగులుంగానే పరిగణించడం, 1956 లోనే రాష్ట్రం మొత్తంమీద కంటికన్ను సర్వీసు రద్దుచేసినా స్థానికులకు వారిని పట్టించు కోనందున కంటికన్ను సర్వీసు వారు నిరసనలు తెలిపారు. ఆసుపత్రి ఉద్యోగులు ఎదురుకొంటున్నారని తెలుగు అని శ్రీ కృష్ణచేవ్ అన్నారు.

ప్రజలు తమ భవిష్యత్తును తమ చేతులలోకి తీసుకున్నప్పుడే శాంతి సుసాధ్యం కాగలదని కృష్ణచేవ్ ముగించారు.

ఆస్ట్రియన్ పర్యటన తరువాత స్వదేశానికి తిరిగివెళుతూ పత్రికా విలేఖరులు సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా ప్రకటించారు.

సమ్మె సందర్భంలో అల్లర్లు అణచడానికి కేంద్రం సంసిద్ధత

అధికారులకు అండగా నిలవాలని సైనికదళాలకు ప్రభుత్వం ఉత్తర్వు

కరవుభత్యం విషయంలో వేతనసంఘ సిఫార్సు అమలుపరచాలని ఆలోచన

న్యూఢిల్లీ, జూలై 9: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె ఫలితంగా ఉద్భవించగల ఏ విధమైన అక్రమ, అశాంతి, విధ్వంసకపరిస్థితులను అయినా సమర్థవంతంగా ఎదుర్కోవటానికి సోమవారాయంత్రం సమావేశమైన కేంద్ర మంత్రివర్గం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

పరిస్థితుల నన్నిటినీ సాకల్యంగా పరిశీలించినమీదట సమ్మె అనివార్యమనే అభిప్రాయంతో తీసుకోవాల్సిన తదితర తుదిచర్యలు కూడా మంత్రి వర్గసమావేశం చర్చించి ఆమోదించింది.

ఈ సమావేశంలో అత్యవసర శాఖలను నిర్వహించే దృష్టితో నేతాజీ సందర్భంలో జరిగే హింస, విధ్వంసకాండలను కూడా దృష్టిలో ఉంచుకున్నారని తెలుస్తున్నది. కలకత్తా, బొంబాయినగరాలలో పరిస్థితి విషమిస్తుంతనే ఉద్దేశంతో ఈ రెండు నగరాలలోనూ సైనికదళాలకు ఉత్తరువులు పంపబడ్డాయి.

ఈ సమ్మె విషయంలో తాను శాసన రీత్యా ప్రభుత్వం అన్ని అధికారాలనూ సమీకరించుకున్నా పరిస్థితులను విషమింపచేసే ఏ సంఘటనా జరుపకపోవచ్చని తెలుస్తున్నది.

ఇది యిలావుండగా శ్రీ ఫిరోజ్ గాంధీ సమ్మె విషయంలో శ్రీ పీటర్ అల్వారిస్‌తో యింకా సంప్రతింపులు సాగిస్తూన్నే వున్నారు. కేంద్ర ఉద్యోగుల నాయకులలో కొందరు శ్రీనెహ్రూను చూడాలని తహతహ పడుతున్నారనీ కాని తానుచేసిన హృదయపూర్వకమైన విజ్ఞప్తికి యింతవరకూ యే విధమైన సమాధానం రానందున శ్రీ నెహ్రూను కలిసి చూడకపోవచ్చనీ తెలుస్తున్నది. రేపు జరుగనున్న సమిష్టి కార్యాచరణ సంఘం వారి స్థాయీ సంఘ సమావేశం అత్యంత ప్రధానంగా భావించబడుతోంది. అర్థిక కొప్పందాలతో సహా సమస్త సంఘంవారి నిర్ణయాలను ప్రభుత్వ [illegible] దృష్టితో పరిశీలిస్తుందని [illegible] ప్రసంగం దృష్ట్యా [illegible] ఉద్యోగులకు ప్రకటించారు.

ఆహారధాన్యాల పంపిణీ, సరఫరా నిలవలకు సంబంధించిన శాఖలూ, ప్రభుత్వ అజమాయిషీలోని విద్యుత్కేంద్ర నిర్వహణశాఖలు మొదలైనవి సమ్మె చేయటాన్ని నిషేధిస్తూ నేడు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపరిస్థితిని తమ వ్యాపారదృష్ట్యా జాగ్రత్తగా పరిశీలించాలని నేడు ఢిల్లీలో సమావేశమైన ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తీర్మానించింది.

స్థాయీసంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 9: వివిధప్రాంతాల నుండి యీరాత్రి యిక్కడికి వచ్చిన కేంద్రప్రభుత్వోద్యోగుల సమిష్టికార్యాచరణసమితి స్థాయీసంఘం సభ్యులు రాత్రి 11 గంటలకు అత్యవసరంగా సమావేశమయ్యారు. వీరిరాకతో సమ్మెను విరమింపజేయగల తుదిప్రయత్నాలకు ఢిల్లీ కార్యరంగమయింది.

స్థాయీసంఘంసమావేశంలో ప్రధాని నెహ్రూతో యూనియన్ నాయకుల పునస్సమావేశం గురించి శ్రీ ఫిరోజ్ గాంధీ ప్రయత్నాలు సమీక్షించబడ్డాయనీ-ఏదిఏమైనా ముందుగానే నిర్దిష్టమైన మరతులపైనగాని యూనియన్ నాయకులు శ్రీ నెహ్రూను కలుసుకొనగోరకపోవచ్చనీ అనుకుంటున్నారు. తొంభైనిమిషాలకాలం జరిగిన యీసమావేశాంతంలో శ్రీ ఎ. ఎమ్. జోషీ ఉదయాన్నే శ్రీ ఫిరోజ్ గాంధీని కలుసుకొని ఆయన చర్చల సారాంశాన్ని ఆ సాయంత్రం స్టాండింగ్ కౌన్సిల్‌కు నివేదించాలని నిర్ణయించబడిందని తెలుస్తోంది.

ఈనాటి ఉదయం శ్రీ ఫిరోజ్ గాంధీ స్థాయీసంఘం కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్‌ను కలుసుకొని మాట్లాడారు.

ఢిల్లీకి బయలుదేరబోయే ముందు బొంబాయి విమానాశ్రయంలో యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. ఎమ్. జోషీ ప్రసంగిస్తూ కనీస వేతనం, జీవన వ్యయసూచికతో సంబంధం కలిగిన కరువు భత్యపు నిర్ణయం అనేవి రెండూ ప్రభుత్వం విధిగా నిర్ణయించాల్సిన పన్నారు.

దీనివల్ల ప్రభుత్వానికి బాధలేదు. ప్రభుత్వం ప్రజలలో జీవనవ్యయంతగ్గించగలిగినవాడు కరువుభత్యం దానంతటఅదే తగ్గిపోతుంది. 1947 వ సంవత్సరంకన్నా నేడు జీవన వ్యయం ఎంతో పెరిగింది. కాని జీతాలలో మార్పు రాలేదు అన్నారు శ్రీ జోషీ.

జీవితభీమా సంస్థ బొంబాయి వుద్యోగుల సమాఖ్య జీతం తీసుకుంటున్న ప్రతివాడూ కేంద్రప్రభుత్వోద్యోగులన్యాయమైన సమ్మెను సమర్థిస్తూ ఒక రోజు లాంఛనపూర్వకమైన నిరసన సమ్మె జులై 14 న జరపాలని తీర్మానించారు.

విశాఖపటణంలో కేంద్ర ఉద్యోగుల ఊరేగింపు

విశాఖపట్టణం, జూలై 6: కేంద్ర ఉద్యోగుల స్థానిక కార్యాచరణ సంఘం వారు నిన్న సాయంకాలం పురవీధుల్లో ఊరేగింపు జరిపారు. గాంధీపార్కువద్ద శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. కనీసపు కోర్కెలు తీరేవరకు పోరాటం కొనసాగించాలని సభలో ప్రసంగాలు జరిగాయి.

విశాఖపట్టణంలో నౌకా, రైల్వే, తంతి-తపాలా, నౌకావిభాగం డిపో, రేవు వగైరాలలో కేంద్రఉద్యోగులు దాదాపు 6000 మంది వున్నారు. వీరిలో సూటికి 70 మంది సమ్మెలో పాల్గొనగలరని వీరి ప్రతినిధి ఒకరు చెప్పారు.

జూన్, జూలై 8: జర్మనీవిషయంలో వియన్నానుండి శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటన పశ్చిమజర్మనీలో సంచలనం కలిగించింది. పశ్చిమజర్మనీ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ హీర్ ఫిలిక్స్‌వాన్ ఎక్కార్డట్ యీ విషయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ కృశ్చేవ్ అంతులేని బెదిరింపులను జాగ్రత్తగా పరిశీలించాలనీ ఈ విషయంలో శాసన సభ సమావేశానికి ముందుగానే పాశ్చాత్యరాజ్యాలను సంప్రతించటం అవుచరమనీ అన్నారు.

జర్మనీ ప్రభుత్వంమీద, ప్రభుత్వాధినేతమీద శ్రీ కృశ్చేవ్ ఆస్ట్రియా భూభాగంనుండి చేసిన నిందా పూర్వక బెదిరింపులకు తుదిరూపమైన అసమ్మతిని ఆస్ట్రియా ప్రభుత్వానికి తెలియచెయ్యమని వియన్నాలోని తన ప్రతినిధిని ఆదేశించింది.

ప్రజావసర శాఖలు

ప్రభుత్వ అసాధారణ గెజెట్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 9: సాయుధదళాల అత్యవసరవిభుల శాసనం క్రింద ఆరు ప్రభుత్వశాఖలను ప్రజావసరమైన శాఖలుగా పరిగణించేట్లుగా నేడు ఒక అసాధారణ గెజెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది.

ఇందులో ఈ క్రిందిశాఖలు ఉదహరించబడినవి.

1. పోస్టల్, టెలిగ్రాఫ్, టెలిఫోన్ శాఖలు.

2. నీటిమీద, భూమిమీద, ఆకాశంలోనూ ప్రయాణీకులనుగానీ సరుకులను గానీ చేరవేసే రైల్వే, తదితర రవాణా శాఖలు.

3. విమానాశ్రయ నిర్వాహక, విమాన నిర్వాహక శాఖలు.

4. ఏ లేవులోనైనా ఎగుమతి దిగుమతి సరుకుల రవాణాకు, నిలవలకు సంబంధించినశాఖలు.

5. కష్టమ్సుకుండి సరుకులనూ ప్రయాణీకులనూ బయటికి పంపుటకు పనికి వచ్చేశాఖలూ, దొంగ వ్యాపార నిరోధక శాఖలూ.

6. టంకశాల. కరెన్సీ ముద్రణ శాఖలు.

1947 వ సంవత్సరంలో చేయబడిన సాయుధ దళాల అత్యవసర శాసనం క్రింద ప్రభుత్వం యేశాఖనైనా దేశానికి అత్యంత ప్రాధాన్యతగల శాఖగా నిర్వచించవచ్చు. అలా ప్రకటించిన మరుక్షణం నుండీ ఏ ఉద్యోగి అయినా తనపై అధికారి ఉత్తరువును విధిదా అనుసరించి తీరాల్సివుంటుంది.

తమ విధి నిర్వహణలో సివిల్ అధికారులకు సహాయంచేసే సాయుధదళాల వారు యీ సందర్భంలో కూడా తమ దళాల అధికారినే తమ అధికారిగా పరిగణిస్తారు.

ఈ ప్రకటన మూలంగా దేశంలో మరింత క్రమశిక్షణ అమలు జరుగుతుంది.

అమలాపురం, జూలై 4: అమలాపురం తాలూకా గుండెల వాస్తవ్యులు శ్రీ పొలిశెట్టి స్వామినాయుడు నిన్న మధ్యాహ్నం మరణించారు. వయస్సు 68. ఆయనకుగురు కుమారులుఇద్దరు కుమార్తెలు ముగ్గురు సోదరులున్నారు. శ్రీ స్వామినాయుడు ధనిక భూస్వామి. 1932 నుంచి 1948 వరకు తూర్పుగోదావరిజిల్లా బోర్డు సభ్యులుగా వున్నారు 1933 నుంచి 18 ఏళ్లు ఇరిగేషన్‌బోర్డు సభ్యులు. 1937 నుంచి ఆరు సంవత్సరాలు అమలాపురం భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు. శ్రీ కొనసీమ సహకార బ్యాంకుకి కొంతకాలం ఉపాధ్యక్షులు. కీర్తిశేషులు శ్రీ కళావెంకటరావుగారికి సన్నిహిత మిత్రులు.

కేంద్రసిబ్బంది సమ్మె

తగవుల పరిష్కారానికి సంప్రతింపుల ఏర్పాటు

వేతననిర్ణయ సంఘం సిఫార్సును అమలు చేసేందుకు ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూలై 9: కేంద్ర ప్రభుత్వానికీ దాని పారిశ్రామికేతర సిబ్బందికీ తగవులు వచ్చినప్పుడు సిబ్బంది తరఫున సంప్రతింపులు సాగించేందుకు వలసిన ఏర్పాటు చేసే విషయమై ప్రభుత్వ మిప్పుడు శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

కేంద్రప్రభుత్వ యాజమాన్యాధీన పరిశ్రమలలో పని చేసేవారి విషయంలో ఇట్టిఏర్పాటు వుండనేవుంది.

బ్రిటన్‌లోని విట్లీ కౌన్సిల్ సమానాలూ మనదేశంలో కూడా కేంద్ర ప్రభుత్వ సిబ్బందికిఅంతటికీ ప్రాతినిధ్యం వహించగల కేంద్ర సమష్టి (సంప్రతింపుల) సంఘాన్ని నెలకొల్పవలసిందని వేతన నిర్ణయసంఘం సిఫార్సుచేసివుంది.

ఇటువంటి సంఘాన్ని ఏర్పాటు చేయటం ప్రస్తుత పరిస్థితులలో ఎంత మటుకూ సాధ్యం, అందుకు సంబంధించిన వివరాలేమిటిలేవన్నది ముఖ్యంగాఇప్పుడు ఆలోచనలో వున్నట్లు తెలిసింది.

రైల్వేలలో 1952 జనవరినుంచీ ఇటువంటి సంఘంఒకటి ఏర్పడి పనిచేస్తోంది.

తంతితపాలా శాఖలలోకూడా సిబ్బంది చిక్కులనూ, కోర్కెలనూ గురించి అధికారులతో సంప్రతించటానికి వివిధ స్థాయిలలో తగుఏర్పాట్లు వున్నాయి.

ఆకాశ సిబ్బంది ఫెడరేషన్ ప్రతినిధులూ మంత్రీ, డైరెక్టరు జనరలూ వేసే నిర్ణయాలను అమలుపరచటానికి డైరెక్టర్ జనరల్ అధ్వర్యాన ఒక స్థాయి సంఘం ఏర్పరచబడింది.

రక్షణమంత్రిత్వశాఖ యాజమాన్యంలోగల పారిశ్రామిక సంస్థలోని పౌర సిబ్బందికికూడా ఇటువంటి సంప్రతింపులు అవకాశమిచ్చే ఏర్పాటు వుంది.

ప్రభుత్వ పారిశ్రామిక సిబ్బందికి ట్రేడ్ యూనియన్‌ల చట్టాన్ని పొడిగించేవున్నారు. అందువల్ల మిగతా పారిశ్రామిక కార్మికులవలెనే వారుకూడా సంప్రతింపులు వగైరాలద్వారా తమకోర్కెలను నెరవేర్చుకొనే సావకాశం వుంది.

పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపాలట్టి

కేంద్రప్రభుత్వ సిబ్బంది సమ్మె సందర్భంలో ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయటంవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక అవాంతర సమావేశం జరపాలని కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటరీ బృందం వేసిన కోరింది.

ఆ బృందం కార్యదర్శి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ ఈ సంగతిని విలేకరులకు తెలిపుతూ, ఈ ఆర్డినెన్సులోని అంశాలకు సంబంధించిన ఒక బిల్లు రాజ్యసభలో చర్చించబడవలసివుండగా, ఇటువంటి అసాధారణమైన చర్యను తీసుకోవటం ద్వారా ప్రభుత్వం పార్లమెంటు అంటే తనకెట్టి గౌరవమూలేదని నిరూపించిందన్నారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. టి. కె. తంగమణి నేడొక ప్రకటనచేస్తూ, దేశంలో అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించిన సందర్భంలో రాష్ట్రపతి ఇటువంటి ఆర్డినెన్సు జారీచేయటం, దానిని పురస్కరించుకొని ప్రభుత్వం కొన్ని ఉత్తరువులుచేయటం రాజ్యాంగ సమ్మతం కాదన్నారు.

తానుపిళ్ళే ప్రకటనపై శ్రీ ధరన్ వ్యాఖ్య

కేంద్రప్రభుత్వ సిబ్బందిసమ్మె తెదిరింపును ఎదుర్కొనటానికి కేరళ ప్రభుత్వం చకలచర్యలూ తీసుకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ తానుపిళ్ళై చేసిన ప్రకటన హిందుమజ్దూర్ సభ అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నదని అనుకోరాదని తిరుచూరుజిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. వి. శ్రీ ధరన్ ఒకప్రకటన చేశారు. జిల్లా అంతటికీ సంబంధించిన ఒక విషయంలో పార్టీ విధానాన్ని నిర్ణయించేది దేశస్థాయిలో పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులనీ, ఈ సమ్మెను పూర్తిగా బలపరుస్తున్నట్లు అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ ప్రభావ కార్యదర్శి శ్రీ గోర ప్రకటించి వున్నారనీ, పార్టీకి అనుబంధమైన హిందుమజ్దూర్ సభ ఆ ప్రకారమే సమ్మెను బలపరుస్తుందనీ శ్రీ ధరన్ వివరించారు.

సమ్మెకు రాజకీయాలతో సంబంధం లేదట

కేంద్రప్రభుత్వ సిబ్బంది తలపెట్టిన సమ్మెకు రాజకీయాలతో ఎట్టి సంబంధమూ లేదనీ, ఆర్థికచిక్కులను తొలగించుకోవటానికే కడపటి సాధనంగా వారు సమ్మెను వినియోగించు కోవటానికి నిశ్చయించారనీ పార్లమెంటులో కమ్యూనిస్టుబృందం నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందాకు ఒక జాబు వ్రాస్తూ, సంప్రతింపుల ద్వారా ఈ తగాదాను పరిష్కరించవలసిందనీ, సిబ్బంది కోర్కెలను, ముఖ్యంగా ధరలనుబట్టి జీతాలు పుంజేటట్లు చేయాలనేదానిని, అంగీకరించవలసిందనీ శ్రీ డాంగే శ్రీ నందాను కోరారు.

కేవలం కార్మికులకు సంబంధించిన ఈ తగాదాలోకి రాజకీయాలను ప్రవేశపెట్టి వాతావరణాన్ని కలుషితం చేయటానికి కాంగ్రెస్ నాయకత్వమే కారణాలని ప్రయత్నిస్తోందని ప్రజాసోషలిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీ నేడొక ప్రకటనలో ఆరోపించారు.

సమ్మెలో చేరరాదని పలుసంఘాల నిర్ణయం

రైల్వే. తపాలా కార్యాలయాల నిర్వహణకు వాలంటీర్ల ముందంజ

న్యూఢిల్లీ, జూలై 9: కేంద్రప్రభుత్వ సిబ్బంది తాలూకు అనేక సంఘాలు సమ్మెకు తమ వ్యతిరేకతను వెల్లడించాయి. ఉత్తర రైల్వే యూనియన్ వారు అత్యవసర సమావేశం జరిపి 'సంప్రతింపులద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించి, సమ్మెను నివారించండి' అని కార్మికనాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎల్. దత్తా నిన్న కార్మిక మంత్రి శ్రీ నందాను కలుసుకొని మాట్లాడారు.

బొంబాయిలో పశ్చిమ రైల్వే ఎలక్ట్రికల్ రైలు ఇంజన్ డ్రయివర్లు లోగడ తాము ఇచ్చివున్న సమ్మెనోటీసును నేడు ఉపసంహరించుకొన్నారు. దీనికిముందు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భాసూ శంకర్ యాజ్ఞిక్ ఈ డ్రయివర్ల సంఘం వారిని కలుసుకొని మాట్లాడారు.

పశ్చిమరైల్వే మజ్దూర్ సంఘం తాలూకు సూరత్-బుల్సార్ శాఖవారు కూడా సమ్మెలో చేరరాదని నిశ్చయించారు. ఈ సమ్మె రాజకీయాలకు సంబంధించినట్టిదనీ, కనుక దీనికి దూరంగా వుండవలసిందనీ వారుతోటి రైల్వేసిబ్బందికి విజ్ఞప్తిచేశారు.

'రెళ్ళను యథాప్రకారం నడుపుతాం'

భారతజాతీయ రైల్వేసిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. హెచ్. పులకర్ణి పార్లమెంటు సభ్యులకు ఒకలేఖ వ్రాస్తూ, తమ సమాఖ్యలో సభ్యులైన 8 లక్షల మంది రైల్వేసిబ్బంది సమ్మెలో చేరరనీ, సమ్మెకాలంలో యథాప్రకారం రైళ్ళు నడపటానికి పూర్తిగా తోడ్పడుతారనీ తెలియజేశారు.

ఈ సమ్మె కార్మికుల హక్కులకూ సంక్షేమానికీ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవటానికి ఎక్కువగా ఉద్దేశించబడిందనీ, సిద్ధాంతరీత్యానూ, ఆపద్ధర్మంగానూ కూడా తమ సమాఖ్య సమ్మెకు వ్యతిరేకమనీ అయన వివరించారు.

పంజాబు, కాశ్మీర్, ఢిల్లీ ప్రాంతాలలో సుమారు 8000 మంది తంతితపాలా శాఖ సిబ్బందికి ప్రాతినిధ్యం వహించే మూడుసంఘాల కార్యనిర్వాహకులు ఈ సాయంత్రం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, తమసభ్యులు సమ్మెలో చేరబోవటం లేదని చెప్పారు.

సమ్మెను విఫలం చేయటానికి తోడ్పాటు

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు ఇవ్వాళ ఒక ప్రకటన చేస్తూ, కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మెచేయటమే జరిగేటట్లయితే అత్యవసరమైన పనులు జరగటానికి విద్యార్థులంతా తోడ్పడాలని కోరింది. చిట్టచివరి క్షణంలో కూడా సమ్మెను నివారించటానికి ప్రయత్నం జరుగుతుందనే ఆశను ఈ కాంగ్రెస్ వెల్లడించింది.

సిబ్బంది సమ్మె చేస్తే దైనందిన కమ్యూనికేషన్లను మూసివేయ వలసిన అవసరం లేకుండా తమసమాజం సభ్యులు తోడ్పడగలరని భారత అమెచూర్ రేడియో సొసైటీ ప్రభుత్వానికి తెలిపింది.

కేరళ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు, కేంద్రప్రభుత్వ సిబ్బంది సమ్మె జరిగే పక్షంలో, పోస్ట్‌మెన్‌గా, రైల్వే పోర్టర్లుగాకూడా పనిచేయటానికి సిద్ధంగా వున్నారని ఆ రాష్ట్రపు ఉపముఖ్య మంత్రి శ్రీ ఆర్. శంకర్ అన్నారు.

పంజాబ్ గవర్నరు శ్రీ ఎస్. పి. గాడ్గిల్ రాజభవన్ సిబ్బందీ సమ్మె రోజులలో రోజూ ఒక గంటసేపు ఏపనీ పాల్గొనకుండా ఆపని చేస్తామని శాస్త్రి ప్రభుత్వానికి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వాన్ని తమ చెప్పుచేతల్లో వుంచుకోవటానికి, ప్రజలను బాధలపాలు చేయటానికీ ప్రయత్నిస్తున్నట్లయితే ఈ ముప్పును యెదుర్కొని తొలగించవలసిన తరుణం వచ్చేసిందని శ్రీ గాడ్గిల్ జలంధర్‌లో ఒకచోట మాట్లాడుతూ అన్నారు.

బీహారులో ముఖ్య మంత్రి శ్రీ కృష్ణ సిన్హా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని చాలా ప్రజాసంస్థలు అత్యవసర కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం స్వచ్ఛంద సేవకులను సమకూర్చుతామని ప్రభుత్వానికి తెలియజేశారు.

కోయంబత్తూరు జిల్లాకాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు, సమ్మె సందర్భంలో ప్రభుత్వానికి తోడ్పడేందుకు 2000 మంది వలంటీర్లుగా చేరినట్లు ప్రకటించారు.

కేరళ విద్యార్థులు 8000మంది సమ్మె జరిగేపక్షంలో, ప్రభుత్వానికి సహాయంగా నిలుచ సంకల్పించుకొన్నట్లు ఆ రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు ప్రకటించారు.

ఆర్డినెన్సు విషయం ఉపరాష్ట్రపతి వైఖరి

అసత్య వార్తలనుఖండిస్తూ రాధాకృష్ణన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 9: కేంద్ర ప్రభుత్వ సిబ్బందిసమ్మె సందర్భంలో జారీ అయిన ఆర్డినెన్సు విషయంలో తమ వైఖరిని గురించి కొన్ని పత్రికలలో పడిన అసత్య వార్తలను ఖండిస్తూ ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడొక ప్రకటన చేశారు.

జూన్ 20 నుంచి జూలై 6 వ తేదీ వరకు రాష్ట్రపతి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించవలసిందిగా నన్ను కోరారు. ఆకాలంలో ఏవైనా అశాంతి రాజు కంభిన్నత తగినట్లు న్యాయవారించటానికి ఆ ఏర్పాటు జరిగింది. ఆర్డినెన్సు ప్రసక్తి అప్పట్లో ఏమీరాలేదు. అప్పట్లోనే ఆ ప్రసక్తి వచ్చి, ఆర్డినెన్సు జారీ చేయవలసిందిగా ప్రభుత్వం సలహా ఇచ్చినట్లయితే నేను తప్పకుండా ఆ ప్రకారం చేసేవాణ్ని అని శ్రీ రాధాకృష్ణన్ ఈ ప్రకటనలో వివరించారు.

ఆర్డినెన్సు జారీ చేయటానికి శ్రీ రాధాకృష్ణన్ విముఖత చూపినట్లు ఒక వార్త కొన్ని పత్రికలలో పడింది.

శాసనసభాధ్యక్షులు

శ్రీ మాడపాటి అభ్యర్థిగా నిర్ణయం

హైదరాబాద్, జూలై 10: శ్రీ మాడపాటి హనుమంతరావు ఈసారి కూడా శాసనసభాధ్యక్షులుగా వుండాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నిశ్చయించారు.

శాసనసభా కాంగ్రెసుపక్షమునిన్నటి సమావేశములో పరిషత్ అధ్యక్షుపదవికి అభ్యర్థిని నిర్ణయించే అధికారమును ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు ఇచ్చారు. ఎన్నికలేవు సభ్యుల ప్రమాణ స్వీకరణ జరిగిన అనంతరము జరుగుతుంది.

కాంగ్రెస్‌లో మరి కొందరి ప్రవేశం

హైదరాబాద్, జూలై 10:— శ్రీయుతులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, గోవాడ పరంధామయ్య, పి. సూర్యనారాయణలను శాసనసభా కాంగ్రెసుపక్షము కాంగ్రెసుపార్టీలో చేర్చుకున్నారు. పరిషత్ సభ్యుడు శ్రీ బాచిన సుబ్బారావునుకూడా పార్టీలో చేర్చుకున్నారు.

శాసనసభా కాంగ్రెసుపక్షము దీనితో 292 అయింది. ఇందులో 237 శాసనసభాసభ్యులు, 55 మంది పరిషత్ సభ్యులు వున్నారు.

నాగప్రాంతం బదిలీ హక్కు

న్యాయశాస్త్రవేత్తల సలహాకు ఫిజో ఆలోచన

లండన్, జూలై 8: భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన సందర్భంలో అస్సాంలోని నాగప్రాంతాన్ని భారతదేశానికి అప్పగింతపెట్టటానికి బ్రిటన్ ప్రభుత్వానికి అధికారంవుందా అనేటటువంటి విషయంపై నాగజాతి విప్లవనాయకుడు ఫిజో న్యాయశాస్త్రవేత్తల సలహా పొందగలడని రిపబ్లిక్ మైకేల్ స్కాట్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ఫిజో లండనుకు కొద్దిదూరంలో వున్న ఒక కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడనీ, ఆయన ఆచూకీ ప్రభుత్వానికి గోప్యంగా వుంచబడలేదనీ, ప్రస్తుతం ఆయన భారత సైనికదళంపై తన ఆరోపణలను నిదర్శన పూర్వకంగా చేర్కొంటూ ఒక గ్రంథం వ్రాస్తున్నారనీ, ఆ గ్రంథ రచన పూర్తిఅయ్యేవరకూ ఆయన పత్రికా ప్రతినిధులను చూడరనీ శ్రీ స్కాట్ తెలియచేశారు. ప్రస్తుతం ఆయన తనకంటికి శస్త్రచికిత్స చేయించుకుంటూ వుండవచ్చునట. ఫిజో పాకిస్తాన్‌లోనూ స్విట్జర్లండ్‌లోనూ చూపిన పాస్‌పోర్టుల విషయం ప్రశ్నించగా దానికి శ్రీ స్కాట్ సమాధానం యివ్వ నిరాకరిస్తూ ఫిజో లండన్‌లో దిగినప్పుడు పాస్‌పోర్టు చూపలేదు కాని ప్రకటన చేశారని చెప్పారు.

రష్యా - ఆస్ట్రియా - నూనె ఒప్పందం

వియన్నా, జూలై 8: ఆస్ట్రియా ఆక్రమణ తరువాత యేర్పడిన నూనెబావీలలో 500,000 టన్నుల కోతను రష్యా అంగీకరించినట్లు, నిర్ణీత పథకంప్రకారం ఉభయదేశాలు తమ వాణిజ్యాన్ని పెంపకం చేసుకోవటానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

రష్యా ఆక్రమణ తుదముట్టిన తరువాత కొప్పందంరీత్యా ఆస్ట్రియా 1965 వరకు సంవత్సరానికి ఒక మిలియను టన్నుల నూనెను 500,000 టన్నుల రష్యా నూనెనుపుబదులుగాసరఫరా చేయాల్సివుంది. కాని యిందువల్ల ఆస్ట్రియా ప్రతిసంవత్సరం 500,000 నూనెను రష్యాకు పంపుతుంది. రష్యా తన తిరుగు ఎగుమతుల నిలిపివేస్తుంది. 1965 తుది వరకూ సంవత్సరంగా నేడు రద్దుచేయబడింది.

రైల్వేఉద్యోగుల ప్రస్తుత సదుపాయాలేవీ తగ్గించరు

రైల్వేబోర్డు ప్రతినిధి ప్రకటన: వేతనసంఘం సిఫార్సులలో ప్రతికూలమైనవాటినిల్పుదు

న్యూఢిల్లీ, జూలై 9: ప్రభుత్వోద్యోగులకు ప్రస్తుతం ఉన్న సదుపాయాలలో బాలభాగం యిక ముందు కూడా కొనసాగగలవనీ, ఈ సదుపాయాలను సంకుచిత పరచమనే వేతన నిర్ణాయకసంఘ సిఫార్సులను యీ విషయంలో ప్రభుత్వం అనుసరించకుండా వుండేందుకు నిర్ణయించిందనీ తెలుస్తున్నది.

ప్రస్తుతం రైల్వే ఉద్యోగులు అనుభవిస్తున్న వైద్య సదుపాయాలూ రైల్వే పాస్‌ల సదుపాయాలూ తదితర సదుపాయాలను యికముందు కూడా పొందగలరని రైల్వేబోర్డు ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

వేతన నిర్ణాయక సంఘంవారు తమ సిఫార్సులలో ప్రస్తుతం రైల్వే ఉద్యోగుల లనుభవిస్తున్న ఉచిత ప్రయాణ సదుపాయాలను భాగా తగ్గించాలనీ, వైద్య సదుపాయం యివ్వటివలె కేవలం ఉచితంగా వుండకుండా ఉద్యోగులు కొంత, ప్రభుత్వం కొంత భరించాలనీ, నిర్ణయించారు. అంతేకాక వైద్య విషయంలో 'కుటుంబం' అనే పదం యొక్క నిర్వచనం మార్చాలనీ, అందులో ప్రస్తుతం సభ్యులుగా పరిగణించబడుతున్న వారిలో చాలమందిని తొలగించాలనీ సూచించారు.

ఈ విషయంలో రైల్వేసిబ్బంది నేషనల్ ఫెడరేషన్ ఆలిండియా రైల్వే సిబ్బంది ఫెడరేషన్‌లతో సంప్రతించకుండా ఈ నూతన విషయంలో యేవిధమైన నిర్ణయాన్ని తీసుకోమని రైల్వే బోర్డు యీ సంఘాలకు హామీ యిచ్చిందని యీ ప్రతినిధి తెలియచేశాడు.

తమతమ సాంఘిక కుటుంబ్యవహారాలపై తమస్వంతగ్రామాలకువెళ్లే పారిశ్రామిక, కార్మిక ఉద్యోగులకు తమ సెలవులలో సెలవు దినప్రయాణపు సదుపాయం యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రయాణసదుపాయపుమొత్తం నిరయించబడేకా యిందువల్ల రైల్వే టిక్కెట్లు భరీదులో తొంబై శాతం పెరిగి కలిసి వొస్తుంది. ఈసదుపాయంఉద్యోగులతోపాటు అతని కుటుంబానికి కూడా అనువర్తిస్తుంది. ఈవిధంగా లబ్ధిపొందే ఉద్యోగుల సంఖ్య రెండు అంకెలదాటి అంచనా వేయబడింది.

60 ఏళ్ళవరకూ నౌకరీ చేయవచ్చు

కాలవ తరగతి ఉద్యోగులూ, కూలీగార, తదితర కార్మికులూ తమ 60 సంవత్సరంవరకూ వుద్యోగంలో వుండవచ్చునీ యిలాంటివారిసంఖ్య ఆరేడు లక్షలు వుంటుందనీ, ఒకటీ, రెండు, మూడు తరగతుల వుద్యోగులు తమ రిటైరయ్యే వరకూ పదవీ విరమణచేయాలనీ నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది.

(మరికొన్నివార్తలు 6 వ పేజీలో)

చెక్ మంత్రివర్గం రాజీనామా

ప్రేగ్, జూలై 9: చెకొస్లవేకియా ప్రధాని శ్రీ విలియం సిరోకీ నేడు తన మంత్రివర్గ రాజీనామాను అధ్యక్షుడు శ్రీ అంటోనిన్ నోవోట్నీకి అందజేశారు.

మంత్రివర్గ రాజీనామాను అధ్యక్షుడు అంగీకరించారు. క్రొత్త మంత్రివర్గం ఏర్పడేంతవరకు మామూలు కార్యకలాపాలను జరుపవలసిందిగా ఈ మంత్రివర్గాన్ని అధ్యక్షుడు ఆదేశించాడు.

నేషనల్ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత క్రొత్త మంత

నేతసంఘాలకు సహాయం

పద్ధతిని మార్చాలని ప్రభుత్వయోచన

హైదరాబాద్, జూలై 9: తృతీయ పంచవర్షప్రణాళికాలంలో చేనేత సహకార సంఘాలకు సహాయం చేసేవిధానమును మార్చాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు లఘుపరిశ్రమలమంత్రి శ్రీ యం. లక్ష్మణ్ శ్రీ గున్నయ్యకు తెలియజేశారు. ప్రస్తుతము 8200 మగ్గాలున్న సంఘానికి పాలకు రు 50 లు ఇస్తున్నారు.

సహకారసంఘాలను విస్తృతము చేయటంలో వున్నవానిని పటిష్టం చేయటం మంచిదని తాము అభిప్రాయపడుతున్నట్లు మంత్రి చెప్పారు.

సహకారరంగములోని చేనేతవారికి కల్పిస్తున్న సౌకర్యాలు వివరాలను మంత్రి సభలో అందచేశారు.

మరపురాకుండుటకై

నన్ను చూడు తరిగా యీనాడు స్వర్గస్థురాలైంచిన మా ప్రియమైన వి. ఎస్. (శ్రీ శి కం పెనీ)ని యెప్పుడు మరువలేకుండుటకై స్మరించుకొనుచున్న...

...వారి అనుగు భార్య, పిల్లలు

పోలీస్ డివిజన్ వార్తా చిత్ర ప్రదర్శనము

[illegible] జిల్లాలలో—కొత్తగూడెం, పర్వతగిరి, పిఠాపురం, డాక్టర్ భార్గవ కథ, [illegible]వ్యాయం, భరతనాట్యం, (కలర్) [illegible] జాతీయ భారతవార్తా చిత్రములు. [illegible] మంగళ, బుధ, గురువారములలో [illegible] గంటలకు. పిల్లల థియేటరు [illegible] (పాత్రలు) ప్రవేశము 25 నయా పైసా.

.DA-60/254

WANTED
T. W.T. College(Regd)
BADAVOL, W.G.Dt.
S.S.L.C., P.U.C. H.S.C,
[illegible] ట్రెయిల్ క్లాస్, తెలుగుపండిత M. పోస్టుమాస్టర్లు, టెలిగ్రాఫిస్టులు, కిగ్నలర్సుగ [illegible] 8 నెలలు శిక్షణ పొందుట కొరకు 21 వరకు కోర్సు [illegible] కు 50 N.P. [illegible] ఆర్ స్టిపెండ్.

విజయవాడ కాలువ గట్లపై ఆక్రమణల తొలగింపు

తిరిగి కలెక్టరుకే పథకం సమర్పణ

విజయవాడ, జూలై 9: ఈ పట్టణంలో కాలువగట్లపై ఆక్రమణలను తొలగించే పథకాన్ని మార్చి ప్రభుత్వం, జిల్లాకలెక్టరు అభిప్రాయం కోరిందని తెలియవచ్చింది.

కలెక్టరు నివేదిక అందేవరకు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిలిపివేశారు.

జూలై 1 వ తేదీనుంచి కాలువగట్లను ఖాళీచేయాలని రెవెన్యూశాఖ జారీచేసిన తాఖీదులను నిలుపవలసిందని యువజనకాంగ్రెసు సంఘం రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తిచేసింది. ఈ గట్లను ఆక్రమించుకున్నవారికి ప్రత్యామ్నాయంగా మొగలరాజపురం వాడలో చూపిన స్థలాలు నివాసయోగ్యమైనవి కావనీ, పైపెచ్చు ఖుడసేరు వరదలకు గురికాగలవనీ వివరించింది. ప్రభుత్వం ఈ దరఖాస్తును కలెక్టరుకు పంపింది.

కాలువగట్లపై ఆక్రమణలు తొలగించి, ఉద్యానవనాలు ఏర్పాటు చెయ్యాలని పురపాలక సంఘ ప్రత్యేకాధికారి భావించారు. ఈ గట్లపై నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించడానికి రు 2 లక్షల వ్యయంతో పురపాలకసంఘం 200 ఎకరాల భూమి కొనుగోలు చేసింది. విద్యుచ్ఛక్తి, మంచినీరు సరఫరా వసతులు కలిగించేందుకు కూడా పథకాలు తయారయ్యాయి. కలెక్టరు అధ్యక్షుడుగా పురపాలక సంఘం ఏర్పాటు చేసిన ఒక సంఘం ఈ పథకాన్ని ఆమోదించిందని తెలిసింది. ఆ ప్రకారం కాలువగట్లను ఖాళీ చేయమని ఈ తిరువులు జారీ చేశారు.

ఈ సందర్భంలో కలెక్టరు నివేదిక అందిన తరువాత తుది నిర్ణయం జరుగుతుంది. (స్వ. వి.)

విశాఖ పట్టణం పురపాలకసంఘం

కొత్తగా ఎన్నికైన సభ్యుల జాబితా

విశాఖపట్టణం, జూలై 9: ఈ పురపాలక సంఘానికి తిరువ సభ్యులు ఎన్నికైనట్లు ప్రత్యేకాధికారి శ్రీ వై. గురురెడ్డి ప్రకటించారు. పోలింగు 7 వ తేదీన జరిగింది. నిన్న రాత్రి పొద్దుపోయేవరకు ఓట్లు లెక్కించారు.

పురపాలక సంఘానికి ఎన్నిక కావలసిన మొత్తం 86 మంది సభ్యులకుగాను 8 మంది పోటీలేకుండా ఎన్నికయ్యారు. స్త్రీసభ్య నియోజకవర్గంలోని రిజర్వు స్థానానికి పోటీచేసిన శ్రీమతి కందుల కనుమమ్మ జనరల్ స్థానానికి, శ్రీమతి వరహాలమ్మ రిజర్వు స్థానానికి ఎన్నికయ్యారు.

1½ సంవత్సరాల క్రితం పురపాలక సంఘం రద్దుఅయిన తరువాత ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన అభ్యర్థుల జాబితా: శ్రీయుతులు బాబూలాల్, రహమాన్, శ్రీమతులు కందుల కమలమ్మ, డి. వరహాలమ్మ, టి. రామశర్మ, జి. కొండలరావు, డా॥ ఆర్. అచ్యుతరామయ్య, బి. నాగులు, ఎస్. పైడితల్లి, బి. సత్యనారాయణ జి. చిన్నయ్య, డి. జగన్నాథరావు, బి. అప్పారావు, ఎన్. అప్పలరాజు, వి. రామారావు, జె. యల్లయ్యరావు, పి. పోలయ్య, పి. విలియమ్సు, బి. సూర్యనారాయణశాస్త్రి, ఎస్. సూర్యారావు, ఎస్. చిరంజీవిరావు, భానోజీరావు, ఎం. కామేశ్వరరావు, శ్రీమతి టి. టి. రమణమ్మ, ఎం. ఎ. రెడ్డి, రామమోహనరావు, ఎస్. అచ్చిరాజు, టి. ఎస్. ఎన్ రాజు, జగన్నాథరావు, ఎఫ్. ఆంథోని, ఆనంద రెడ్డి, ఆర్. సూర్యనారాయణ, సి. హెచ్. బంగారయ్య, ఎం. పట్టాభి రామిరెడ్డి, బి. సన్యాసిరాజు, బి. నాగరాజు. (స్వ. వి.)

రాష్ట్ర సహకార బ్యాంకు

విజయవాడ, జూలై 8: ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం ఇక్కడ ఇటీవల సమావేశమై 1960-61 సంవత్సరానికి యీ దినవారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు: అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె. వి. సాగర్, కార్యదర్శి ఇ. రామారావు, సహాయ కార్యదర్శి కె. రఘుపతి, కోశాధికారి ఎం. వి. శర్మ, సభ్యులు: పి. బలరాం, ఇ. పి. యస్. చంద్రన్, ఎస్. రాధాకృష్ణారావు, జె. నాగయ్య. (స్వ. వి.)

హైదరాబాద్, జూలై 9: అదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ అహమ్మద్ ఖుర్షీద్, అదిలాబాద్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జాక్కల్ నారాయణ పార్టీకి రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

పురాదీమా వేదీలో గత మంగళవారం ఒక ఇంటి పట్టాగోడకూలి ఇద్దరు పిల్లలకు, ఇద్దరు స్త్రీలకు గాయాలు తగిలాయి. వీరు మొహర్రం ఊరేగింపు చూస్తూ వుండగా ఈ ప్రమాదం సంభవించింది.

నాగార్జునసాగర్ ప్రాజక్టు స్పెషల్ కలెక్టరు కార్యాలయమును హైదరాబాద్‌లోని బర్కత్ పురానుండి నాగార్జునసాగర్ డాము దగ్గరకు మార్చే నిమిత్తం జూలై 18 నుండి మూసివేస్తారు. జూలై 26 నుండి యీ కార్యాలయం 'హిల్ కాలనీ' నాగార్జునడాము వద్ద పనిచేస్తుంది.

ఆంధ్ర ప్రాంతంలో వైద్య కళాశాలలు

విద్యార్థుల ఇంటర్వ్యూ కార్యక్రమం

గుంటూరు, జూలై 9: ఆంధ్రప్రాంతంలోని వివిధ వైద్యకళాశాలలలో ప్రీ-ప్రొఫెషనల్, ఎం.బి.బి.ఎస్. కోర్సులలో ప్రవేశం కోరుతూ గుంటూరు 2400 మంది విద్యార్థులు దరఖాస్తులు పంపుకున్నారు, వీరిలో దాదాపు 1000 మందిని "ఇంటర్‌వ్యూ"కు పిలుస్తారు.

విద్యార్థులను ఎన్నుకునేందుకు ఏర్పాటైన సంఘానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు అధ్యక్షుడుగాను, గుంటూరు వైద్యకళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ డి. జగన్నాథరెడ్డి కార్యదర్శిగాను వ్యవహరిస్తారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ పి. నరసింహారావు, శాసనసభ్యులు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, విజయభాస్కరరెడ్డి సభ్యులుగా పనిచేస్తారు. వీరు ఆయాప్రాంతాలలో దిగువ ప్రకటించిన తేదీలలో విద్యార్థులను "ఇంటర్ వ్యూ" చేస్తారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు - విశాఖపట్టణం వైద్యకళాశాలలో ఈ 12, 13 తేదీలలో; తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు, కృష్ణాజిల్లాకు-జూలై 27 నుంచి ఆగస్టు 1 వ తేదీ వరకు; మూడవ ప్రాంతానికి-తిరుపతి విశ్వవిద్యాలయం భవనాలలో, జూలై 16 నుంచి 20 వ తేదీ వరకు. (స్వ. వి.)

కోయంబత్తూరు దొంగనోట్లు కేసు

ముద్దాయిలకు జామీను నిరాకరణ

కోయంబత్తూరు, జూలై 9: తమకు బెయిలు యిప్పించవలసిందిగా ఫోర్జరీ కేసు ముద్దాయిలు మరుధాచల గౌండర్, పళనిస్వామి గౌండర్, స్వామినాథ మొదలియారులు పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను లౌన్- సబ్- మాజస్ట్రేటు శ్రీ ఎస్. ఎస్. వీరరాఘవన్ నేడు త్రోసివేశారు.

నిందితులు జూలై 5 నలలో దొంగనోట్ల చెలామణి చేయిస్తున్నారనే నేరంపై అరెస్టు కావించబడి పేజీస్ ట్రీటు చేత రిమాండులో వుంచబడ్డారు.

ఈ ముగ్గురి అరెస్టులూ దొంగనోట్ల విషయం పుట్రచేశాడని సాక్ష్యాధారాల మీద అరెస్టు కావింపబడిన కృష్ణన్ అరెస్టును అనుసరించి జరిగాయనీ- ఈ ముగ్గురిలో మరుధాచల గౌండర్ తప్పట్లు విరివిగా చలామణి చేశాడనీ అతడలా చేయటానికి మిగిలినయిరువురూ సహాయపడ్డారనీ, ఇది మొదట జరిగిన కృష్ణన్ పుట్రలోని రెండవ భాగమేననీ, పోలీసులు యింకా అన్వేషణ సాగిస్తున్నారనీ మూడువారాలలో కేసు పరిశోధన పూర్తికావొచ్చునీ అందువల్ల వీరికి బెయిలు యివ్వాల్సిన అవసరంలేదనీ పేజస్ట్రేటు అభిప్రాయపడ్డారు.

మైసూరులో ఫోర్జరీనోట్లు

మైసూర్, జూలై 8: సిటీ క్రైంబ్రాంచి పోలీసు వారు నేటి ఉదయం పాత పోస్టాఫీసు రోడ్డులోని గార్డెన్ హోటలులోని ఒక గదిపై దాడిజరిపి కుట్టప్పన్, దామోదరన్, థామస్ అనే కేరళ వాస్తవ్యులను అయిదు, పదిరూపాయల దొంగనోట్లు తయారుచేస్తున్నారనే అనుమానంపై అరెస్టు చేశారు.

తరువాత జరిగిన సోదాలో కొన్ని వంద, పదిరూపాయలనోట్లు, నోట్ల ముద్రణకు పనికివొచ్చే బ్లాకులు, బాండుకాగితపు రసాయినిక ద్రవ్యాలూ పట్టుబడ్డాయి.

అరెస్టు కావించబడిన వారు భాలగుడ్డలూ రిస్టువాచీలు మొదలైనవి కొన్నారనీ, తమ తమ యింట్లోకు మనియార్డర్లు పంపారనీ అందువల్ల అదొంగనోట్లు నగరంలో విరివిగా వుండవొచ్చునీ పోలీసులు ప్రకటించారు.

మలబార్ అడవుల జాతీయం

శాసనసభలో మంత్రి వెలడి

త్రివేండ్రం, జూలై 9: రిజర్వు న్యాయశాఖలమంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్ మలబార్ ప్రాంతంలోని స్వంత అడవులను జాతీయం చేసేందుకు ప్రభుత్వము చట్టం తయారుచేస్తున్నదని శ్రీ సి. ఎ. మాత్యుకు కేరళ శాసనసభలో నేడు తెల్పాడు.

మలబార్ ప్రాంతంలో 7,68,000 ఎకరాల స్వంతఅడవీప్రాంతం ఉన్నట్లు అందరా వేయబడిందనీ అటవీప్రాంత పరిశీలన ప్రారంభించబడిందని చంద్రశేఖరన్ తెలియజేశారు.

కళావతి హత్యానేరం

నిందితులకు జామీను నిరాకరణ

సూరత్, జూలై 9: కళావతి అనే తమ పనిమనిషిని చంపారనే నేరంపై అరెస్టు అయిన డాక్టర్ నాబల్ రావ్ వోరా, ఆయన భార్య శాంతాబాయ్ వోరాలకు జామీను యివ్వటానికి సూరత్ సెషన్సు జడ్జీ శ్రీ జె. యమ్. సేత్ నిరాకరించారు. ముద్దాయిల ఇంట్లో పనిచేస్తున్న కుఱ్ఱవాడు భిభీ అల్రూ వరుగామారి యిచ్చిన వాఙ్మూలం; పరిస్థితులూ నిందితులు దోషులనటానికి తగిన సాక్ష్యాధారాలు సమకూర్చాయని న్యాయాధిపతి అభిప్రాయపడ్డారు.

గోవారాజకీయఖైదీల నిరాహార దీక్ష

జైలు అధికార హింసా ప్రవర్తనపట్ల నిరసన

బొంబాయి, జూలై 8: అగ్యూడా కోటలో నిర్బంధింపబడిన గోవారాజకీయ ఖైదీలు నిరాహారదీక్ష ప్రారంభించారని తెలుస్తోంది.

ప్రస్తుతం తాము వుంటున్న జైలు గదులలో వర్షాధిక్యంవల్ల నీరు కారుతున్నదనీ తమని ఈ చెమ్మనుండి తప్పించాలనీ యీ ఖైదీలు కోరగా జైలు అధికారులు బలప్రయోగంచేసినట్లు, దాని మీద నిరచన్నదీక్ష ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

నిరశన దీక్షలో పాల్గొన్న శ్రీ రొక్సి సంతానాను అధికారులు ఒక కూపంలో బంధించారనీ అతని విషయం యేమైందీ తెలియటంలేదనీ అంటున్నారు.

రాష్ట్రంలో పెక్కుచోట్ల కొత్త పాఠశాలలు

మద్రాసు, జూలై 10: ఈ విద్యాసంవత్సరారంభంలో రాష్ట్రంలో పెక్కుచోట్ల కొత్త పాఠశాలల ప్రారంభోత్సవాలు జరిగాయి. సంగ్రహంగా వానివివరాలు ఇవి.

నరసరావుపేట

యు. ఎల్. సి. ఎం. ఆవరణలో ఏర్పాటైన బాలికల మాధ్యమిక పాఠశాలకు (పురపాలకసంఘం నిర్వహించే) పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. రామకోటయ్య ఇటీవలప్రారంభోత్సవం జరిపారు. సభకు ఎస్. ఎస్. ఎన్. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఐ. రంగనాయకులు అధ్యక్షత వహించారు. పలువురు అధికార, అనధికార ప్రముఖులు హాజరయ్యారు. పాఠశాలకు ప్రభుత్వాదాయం లభింపజేసేందుకు పురపాలకసంఘం చేసిన కృషిని శ్రీ రామకోటయ్య వివరించారు. పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. సి. ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గురునాథశర్మ, పురపాలక సంఘసభ్యుడు శ్రీ కె. కాశీ రామారావుకూడా ప్రసంగించారు. శ్రీ ఎస్. సి. ఆంజనేయులు వందన సమర్పణం చేశారు.

మహబూబు నగరం

జూనియర్ లేనిక్ ప్రాథమిక విద్యా సంఘానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు అధ్యక్షుడు- శ్రీ ఎస్. చంద్రయ్య, ఉపాధ్యక్షుడు- శ్రీ హసన్ మహమ్మద్ పవల్వాన్, కార్యదర్శి- శ్రీ కె. పుల్లప్ప (ప్రధానోపాధ్యాయుడు), కార్యవర్గ సభ్యులు- శ్రీయుతులు ఎస్. బలరామ్, డి. విఠలయ్య, బి. సత్యనారాయణ, పి. కొండారెడ్డి, జి. రామలింగం, కె. అర్ గుప్త.

లీనును అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు శ్రీ చంద్రయ్య కృతజ్ఞత తెలుపుతూ, పాఠశాల అభివృద్ధికి కృషిచేయగలమని వాగ్దానంచేశారు.

రామకుప్పం

రామకుప్పంలో చిత్తూరు జిల్లా పరిషత్తు మిడిల్ స్కూలుకు, కుప్పం పౌరమాత్రిక ప్రముఖులు శ్రీ వి. వెంకటరత్నం చెట్టి ప్రారంభోత్సవం చేశారు. సభకు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. ఎం. రామమూర్తి అధ్యక్షత వహించారు. ఈ స్కూలు స్థాపనకు 4000 రూపాయలు వసూలు చేసిన శ్రీయుతులు ఎ. సి. సోమశేఖరరెడ్డి, బి. దొడ్డేగౌడు, ఆర్. రాఘవరెడ్డి, అల్లూరు సుబ్రహ్మణ్యంగార్లను ప్రశంసించారు. వచ్చే ఏడాదికి దీనిని ఉన్నత పాఠశాలగా చేయాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. స్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. రాఘవరెడ్డి, శ్రీయుతులు టి. శేషాద్రి అయ్యంగారు, ఎ. సి. సోమశేఖరరెడ్డి (స్థానిక పంచాయతీ అధ్యక్షులు) ఎం. సత్యనారాయణ (బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు) పి. బి. రామమూర్తి (హెడ్ మాస్టరు) సభలో ప్రసంగించారు. డాక్టర్. లక్ష్మణరావు (కుప్పం) విద్యార్థుల వైద్య పరీక్ష ఉచితంగా చేయడానికి వాగ్దానం చేశారు. శ్రీ ఆర్. రాఘవరెడ్డి వందన సమర్పణ చేశారు.

రావికంపాడు

ఈ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి చలనచిత్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

గ్రామవాసులు శ్రీ నాగేశ్వరరావుకు ఘన స్వాగతం యిచ్చారు.

ఈ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్తు రు 15 వేలు, గ్రామ పంచాయతీ రు 10 వేలు మంజూరు చేశాయి. ప్రారంభోత్సవసభకు పరిసర గ్రామాలకు చెందిన వేలాది ప్రజలు వచ్చారు. తెనాలి శాస్త్రవ్యుడు శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షతి వహించారు. పానిక పంచాయతీ తరఫున శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావులకుసన్మానపత్రంసమర్పిస్తూ "రైతుకుటుంబంలోపుట్టినా, చలనచిత్ర రంగంలో ప్రవేశించి, దీక్షతో అవార్డులు శ్రమించి విద్యాయంలో విద్యార్థిలాగ చలనచిత్ర కళాశాలలో అన్ని పరీక్షలలోను జయప్రదంగా పుత్తరులై ఉన్నత స్థానాన్ని అధిరోహించుకొన్న మీరు మా పాఠశాలలో విద్య నభ్యసించే పసివాళ్ళకు మార్గదర్శకులని మా విశ్వాసం" అని అన్నారు. తరువాత, కూచిపూడి హైస్కూలు తెదుగు పండితుడు శ్రీ జాష్టి శ్రీరాములు, తెనాలి కళాశాల పాలక సంఘ సభ్యుడు శ్రీ బెలుపోలు సీతారామయ్య శ్రీ నాగేశ్వరరావు నటనా కౌశల్యమును శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రతిభను వివరించారు.

నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులు, విద్యార్థినులు అభివృద్ధికి రావాలనీ, చదువుకంటె సంస్కారం పెంపొందించుకోటం ముఖ్యమనీ చెప్పారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దొడ్డపనేని వీరయ్య, శ్రీ నాగేశ్వరరావుకు దుశ్శాలువ కప్పారు. శ్రీ దొడ్డపనేని సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

శ్రీ నాగేశ్వరరావు గౌరవార్థం శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు భోజనంలో విందు జరిగినది. (స్వ. వి.)

పి. కొత్తకోట

చిత్తూరు తాలూకా పి. కొత్తకోటలో నూతనంగా నిర్మించిన మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవానికి గ్రామ పెద్దలు, దుట్టుపక్కల గ్రామ ప్రజలు మొత్తం అయిదువందలమంది విచ్చేశారు. భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు శ్రీ వెంకటారెడ్డి, పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ శ్రీనివాసులు నాయుడు, గ్రామ మునసబు శ్రీ రఘునాథరెడ్డి పర్యవేక్షణలో జరిగిన యీ ఉత్సవారంభంలో శ్రీ శంకరశాస్త్రి దైవప్రార్థన గావించారు. సభకు వచ్చిన అతిథులందరికీ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. వి. జి. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. సభకు అధ్యక్షతి వహించిన పోలవరం వాస్తవ్యులు శ్రీ ఎం. భాస్కరరెడ్డి పాఠశాల స్థాపనకు కృషిచేసిన కమిటీ సభ్యులను, గ్రామస్థులను అభినందించారు. శ్రీ కేశవపిళ్లై వందన సమర్పణ చేశారు.

తోండంగి

శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా తోండంగి గ్రామంలో మాధ్యమిక పాఠశాలకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ బెండి కూర్మన్న ప్రారంభోత్సవం చేశారు. మెరకముడిదాం జిల్లాకు ప్రతినిధి జి. అప్పల నరసింహరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కొత్తపల్లి పున్నయ్య సభకు అధ్యక్షతి వహించారు.

ప్రారంభోపన్యాసంలో కూర్మన్న జిల్లాపరిషత్ ఈ సంవత్సరం 15 మాధ్యమిక పాఠశాలలు ప్రారంభించిందనీ, ఇంకా 8 స్కూళ్ళకు ప్రభుత్వంనుంచి అనుమతి రావాలనీ, అదనంగా 21 సెక్షన్‌లు పెట్టామనీ, గత సంవత్సరాంతానికి 65 సెకండరీ పాఠశాలలను నిర్వహిస్తూ వచ్చిందన్నారు.

సభాధ్యక్షులు శ్రీ పున్నయ్య ఈ పాఠశాల ప్రారంభానికి కృషి చేసినవారిని ప్రశంసించారు. శాసనసభ్యులు శ్రీ సత్యనారాయణరాజు, గరివిడి ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ హుస్సేన్, విజయనగరం జిల్లా విద్యాధికారి తిరుమలరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ పార్వతీశం పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రసంగాలు చేశారు.

నెలాట్టూరు

తిరుత్తని తాలూకా నెల్లాట్టూరు గ్రామంలో పల్లిపట్టు బాక్ పంచాయతీ సమితి విశాఖముఖాన, గ్రామ పంచాయతీ [illegible] పాలక సంఘ సభ్యుడు శ్రీ బి. శ్రీరాములునాయుడు శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం జరిపారు. సభకు పల్లిపట్టు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ సి. చిరంజీవులునాయుడు అధ్యక్షత వహించారు. నెల్లాట్టూరు పంచాయతి అధ్యక్షుడు శ్రీ పి. చిన్నికృష్ణమ నాయుడు సభికులకు స్వాగతంచెప్పి పాఠశాల భవన నిర్మాణచరిత్రను సమీక్షించారు. సభాధ్యక్షులు శ్రీ సి. చిరంజీవులు నాయుడు ప్రసంగం తరువాత వందన సమర్పణతో సభముగిసింది.

జానకీపురం పాఠశాల

ఖమ్మంమెట్టు, జూలై 8: మధిర తాలూకాలోని 'జానకీపురం' మాధ్యమిక పాఠశాలను ప్రస్తుతం ఉన్న అన్ని వసతులతోపాటు స్వాధీనంచేసుకుని నిర్వహించ వలసిందిగా ఖమ్మంజిల్లా పరిషత్తును అభ్యర్థిస్తూ 'పాఠశాల విద్యా విషయక నిర్వాహక సంఘం' ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సంఘాధ్యక్షులు శ్రీ పాటిబండ్ల రఘుపతిరావు జిల్లా పరిషత్తు వారికి ఒక లేఖద్వారా ఈ సంగతి తెలియజేశారు.

ఈ పాఠశాల భవనం ప్రభుత్వ విరాళం, గ్రామస్థుల సహాయంచేర్చి నిర్మించారు. భవనం విలువ సుమారు రు. 16000 పాఠశాల భవనంచుట్టూ రెండెకరాల నైశాల్యంగలదు. 2000/- ల విలువగలస్థలమూ, సుమారు రు. 2000/- నెచ్చించి నిర్మించిన ఒకమంచినీటిబావీ వున్నాయి. ఇంతవరకూ పాలకసంఘం యాజమాన్యంలో సమర్థులైన ఉపాధ్యాయులచే ఎనిమిదవతరగతి వరకూ యిక్కడ విద్యాబోధన జరుగుతువుండేది. విద్యార్థులకు అవసరమైనఆటవస్తువులూ, జేనిక్ తరగతుల సామగ్రీ, సైన్సు లేబొరేటరీ విభాగాలున్నాయి. ఇలావున్న ఈ పాఠశాలను జిల్లా పరిషత్తుకు అప్పజెప్పడానికి తమకాలంటి అభ్యంతరము లేదనీ పాలక సంఘం తీర్మానించింది. గత సంవత్సరం ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా ఇది స్వాధీనం చేసుకోబడలేదు. (స్వ. వి.)

పంచాయతీ సమితులు పనిచేస్తున్నతీరు

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి సంతృప్తి

భీమవరం, జూలై 8: "పంచాయతీ సమితులు సక్రమంగా నిర్వహించగలమా అనే అనుమానం ఆదిలో కలిగింది. గ్రామాలలో కక్షులు, వైషమ్యాలు, ఉద్రేకాలు ఇంకా పెరగగలవని తలంచారు. కాని ఫలితాలనుబట్టి ఇప్పుడు చూస్తే, ఇలాంటివన్నీ తొలగిపోగలవని తెలియవచ్చింది" అని ప్రణాళికల మంత్రియగు పిడతల రంగారెడ్డి పేర్కొన్నట్టు రాష్ట్రీయ వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ చెప్పారు.

సమర్థవంతమైన భవిష్యత్తు కలదని, ప్రజల ఆర్థికంగా సహాయం హెచ్చుగావున్నప్పుడు గ్రామప్రజలకు అనేకసౌకర్యాలు వీనిద్వారా కలిగించవచ్చునని మంత్రి చెప్పారు. ఎన్ని అధికారాలు ఇవ్వడానికి వీలుపడుతుందో అన్ని అధికారాలు సమితులకు అప్పగించగలమని, నీటిపారుదల సౌకర్యాల భాగ్యతలు సమితులకు అప్పగిస్తూ వారంరోజుల కిందటనే ఉత్తరువులు జారీ అయినవన్నారు.

మంత్రి రంగారెడ్డి ఇక్కడకు రాగానే బ్లాకు ఆఫీసరు శ్రీ నరసింహారావు ప్రభృతులు స్వాగతం చెప్పారు. సమితి ప్రతినిధి శ్రీ వి. వి. కె. డి. సత్యనారాయణరాజు పుష్పగుచ్ఛం చేశారు. పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు. పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ రంగరాజు వందనసమర్పణ చేశారు.

నీటిసపాయి పథకం

పురపాలక సంఘ కార్యాలయంలో చెయిర్మన్ శ్రీ ఎన్. వెంకట్రామయ్యగారు మంత్రి శ్రీ రంగారెడ్డిగారికి పౌరసన్మానపత్రం సమర్పించారు. తమ నీటిసప్లయి పథకాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చాలని, మదనపల్లి నష్టపడిన రహదార్ల అభివృద్ధికి రెండులక్షలు అప్పు ఇప్పించాలని అభ్యర్థించారు.

సన్మానపత్రానికి మంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానం చెబుతూ తృతీయ ప్రణాళికలో కోటాయింపులు తగినవంటూ కాన్సెలర్లు అందరూకలిసి అప్పు సేకరణకు లేదా మరొక ప్రయత్నానికి శ్రద్ధ చూపాలని అప్పుడు ప్రభుత్వం గ్రాంటుకూడా పొందవచ్చునని అన్నారు. ఉపాధ్యక్షులు శ్రీ జాపూడి నూర్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

భీమవరం పట్టణ కాంగ్రెసువారు మంత్రి శ్రీ రంగారెడ్డికి సన్మానం చేశారు. పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జాపూడి కేశవరావు అధ్యక్షతను తాలూకా కాంగ్రెసు కార్యకర్తలసభ జరిగింది. శ్రీ ఆకుల సత్యనారాయణ సన్మానపత్రం సమర్పించారు.

మండ్రల కార్యక్రమాలు స్థానిక కాంగ్రెసు సంఘాలతో సంప్రతించి ఏర్పాటుచేయాలని పలువురు కాంగ్రెసువాదులు కోరారు. మంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానం చెబుతూ మంత్రుల కార్యక్రమాలు ఈ సంఘాలద్వారా జరగాలనడంకంటె, ప్రజావసరాలు కాంగ్రెసు సంఘాలద్వారా నెరవేరేటట్టు చూడడం మంచిదని సలహా చెప్పారు. స్థానిక కాంగ్రెసు కార్యకర్తల కృషిని అభినందించారు.

విస్సాకోడేరు వంతెనస్థితి

భీమవరం, జూలై 6: ఇచ్చటికి సమీపములోఉప్పు విస్సాకోడేరువద్ద వంతెనకు పేరొకచోట రంధ్రముపడింది, ఈవంతెన పాలకొల్లు - పామర్రుకోడు మీద ఉన్నది. పెద్దరంధ్రముపడి ప్రమాదస్థితిలో వుంది. ఇదివరకో రంధ్రము పడగా పూడ్చివేసినారు. ఈసారి మరి మొకచోటపడింది. రాత్రి సమయములలో ఈ రంధ్రము కనపడినందువ ప్రయాణం కష్టమౌతున్నది. (స్వ. వి)

పంచాయతీలలో బకాయి పన్నుల వసూలు

నకిరేకిలు సమితి ప్రత్యేకకృషి

నకిరేకల్లు, జూలై 1: నకిరేకల్లు పంచాతీ సమితి సర్వసభ్య సమావేశం శ్రీ యస్. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమితి కార్యాలయంలో జరిగింది, నల్లగొండ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. మల్లారెడ్డి చేసిన ప్రతిపాదనను సభ్యులందరు బలపరచారు. పంచాయతీ విస్తరణాధికారులు బ్లాకులలో నున్న గ్రామము లన్నింటిని జోనులవారిగా విభజించి అందలి సాధక బాధకములను క్షుణ్ణముగా పరిశీలించిన పిమ్మట ఆ విషయాలను ఆయా స్థాయీసంఘాలలో చర్చించాలని, ఆయాస్థాయీసంఘ సభ్యులు, బి.డి.ఓ; అధ్యక్షులు, విస్తరణాధికారి ఆయా జోనులయందు నాలుగు లేక అయిదు రోజులు ముకొంవేసి ప్రజల బాధ్యతను, పన్నుల వసూళ్ళతో కలుగు లాభములను వారికి విశదీకరించి వారిలో చైతన్యము కలుగునట్లు చేయాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు చెప్పారు. జూలై నుండి, ఫిబ్రవరిలోగా పన్నుల వసూళ్ళ ప్రచారము చేయుటకు నిర్ణయించారు.

ప్రాథమిక పాఠశాలలోని బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించుటకు నకిరేకల్లు, చిత్తె

కర్నూల్లో తుంగభద్ర నదిపై వంతెన పూర్తి

నగరాభివృద్ధికి అవకాశం: చీఫ్ ఇంజినీర్ దురాని వివరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 10: తుంగభద్రపై కోడ్డువంతెన నిర్మించినందున కర్నూలు పట్టణంలో రద్దీ తగ్గి, విస్తరణకు అవకాశం కలిగిందని రహదారుల చీఫ్ ఇంజినీరు శ్రీ యస్. దురానీ వంతెన ప్రారంభోత్సవ సందర్భంలో తెలిపారు.

శ్రీ దురానీ తమ స్వాగతపత్రంలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"జాతీయ రహదారులు అనగా దేశం నలుమూలలనూ కలిపే ముఖ్య రహదారులు, రేవులను, రాష్ట్రాల రాజధానులను, పోరుగుణకు అవసరమైన కీలక ప్రాంతాలను ఇవి కలుపుతాయి."

"ఇప్పుడు నిర్మించిన ఈ వంతెన ఇతర పెద్ద వంతెనలకంటే పది ఇరువైపులనూ కలుపుతుంది. అంతేగాదు, తెలంగాణా-ఆంధ్రలకు పరస్పర సంబంధాలు ఏర్పడుతాయి."

"ఇది 2027 అడుగుల పొడవు, 24 అడుగుల వెడల్పు. ఈ వంతెనకు 1957 ఫిబ్రవరి 1 న అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి శంకుస్థాపన గావించారు."

"వంతెనలు, రహదార్లు నిర్మించాలంటే ఇప్పుడు కట్టటమంత సులభంగాను, త్వరగాను, జరిగే పని గాదు. పూర్తి పరిశీలనలు, దస్త్రాపులు, ఒకటికి రెండుసార్లు జరిపించాల్సి వుంటుంది. ఒకసారి పని మొదలు పెట్టామా అంటే త్వరితత్వరగా జరిగిపోతుంది. డబ్బు ఇబ్బంది, సిమెంటు, ఉక్కు, కొరత, ఏర్పడితేతప్ప, పని ఆగదు. సిబ్బంది తక్కువగా ఉన్నా, మనిషిమాత్రం మంచి కొడొక్క పాకటం అంటూ జరగనివ్వరు. ఇందుకు ఇంతవరకూ పాధించిన విజయాలే నిదర్శనం."

"ఒక ప్రభుత్వ శాఖలో ప్రాజక్టు మొత్తం ఖర్చులో 80 శాతం విదేశాల నుంచి యంత్రాలు, పరికరాలు, కొనుగోలుకు వెచ్చాయిస్తారు. 20 శాతం మాత్రమే అసలు పనికి వెచ్చాయిస్తారు. కాని రహదార్ల శాఖ పరిశీలించండి. ప్రతి రూపాయ పనిమీదనే ఖర్చవుతుంది. సిమెంటు, ఉక్కు, కొరత ఏర్పడితే చేయవలసిన పరుగును, సాధనాలను, వాడుతాం. అయితే ఈ వంతెన అంటే పెద్ద పనులకు మేలు రకం ఉక్కును, మందలయిన వాటిని దిగుమతి చేసుకోవటం. అయినా మొత్తం ఖర్చులో కేవలం 10 లేక 15 శాతం అవుతుంది. ఒకవేళ ఈ దేశంలోనే ఇవి తయారుగా అయి లభిస్తే, ఆ ఖర్చు కూడా వుండదు. ఒక ఏడాదిలో వీటి తయారీకానికి వీలు కలుగుతుందనే తెలుస్తున్నది."

"ఈ వంతెన 804817 క్యూసెక్కుల నీరు విడుదలకు వీలుగా నిర్మాణం చేశారు. 82 తలుపులు వుంటాయి."

"ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ప్రారంభం జరిపిన మూడవ పెద్దరోడ్డు వంతెన ఇది. మొదటిది తూర్పుగోదావరిజిల్లా ఎర్రవరంవద్ద, రెండవది పల్లగొండ జిల్లాలోని పాలేరుపై నిర్మించినది."

"తుంగ, భద్ర, వరుల సమ్మేళనమే తుంగభద్రనది. దీని జనపథం పశ్చిమ కనుమలలో 180 మైళ్ళు ఎగువన ఒక "జాం" నిర్మించి నీటిని పెద్ద రిజర్వాయరులో నిల్వచేసి విద్యుచ్ఛక్తి, వ్యవసాయ, అవసరాలకు వదులుతున్నాం. హంగరేనది ఈ తుంగభద్రలో రిజర్వాయరుకు 55 మైళ్ళు దిగువన కలుస్తున్నది. తుంగేశుల వద్ద ఈ వంతెనకు 15 మైళ్ళు ఎగువన నది పై ఆనకట్ట కట్టారు. కర్నూలు చేళ్లలోగా ఈనది 2,1355 చ. మై. ప్రాంతాన్ని తడుపుతుంది. నదిపై రెండు రైలు వంతెనలున్నాయి. ఒకటి మునీరాబాదు, రెండవది ఈ వంతెనకు రెండు మైళ్ళు దిగువన ద్రోణాచలం - హైదరాబాదు మార్గంలోను, ఆంధ్ర ప్రదేశ్ లో ఈ నదిపై ఇదే మొదటిరోడ్డు వంతెన."

"ఏడవ జాతీయ రహదారి అడిలాబాదు, కర్నూలు, గుత్తి, అనంతపురం, మీదుగా మైసూరు పరిహద్దుకు చేరుతుంది. పొడవు 464 మైళ్లు, రంగాపురం వద్ద కృష్ణానదిని, కర్నూలు వద్ద తుంగభద్రను, పమిడీవద్ద పెన్నను దాటుతుంది. కర్నూలు వైపునుంచి హైదరాబాదు చేరాలంటే హాస్పేట, రాయచూరు, జడచర్ల మీదుగా 620 కి. మీ ప్రయాణం చేయాల్సివుంటుంది. ఇప్పుడు ఇది 309 కి.మీ. లకు తగ్గింది. కర్నూలు వద్ద వంతెన అవసరమని 1957 లోనే భావించారు. అప్పటి శాసనసభ్యులు శ్రీ కె. అబ్దుల్ రహమాన్‌ఖాన్ మద్రాసు శాసనసభలో ఈవిషయం ప్రస్తావించారు. అయితే మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలకు రెంటికి సంబంధించిన పని గనుక క్రమేణా అమలు జరగవచ్చు అని అప్పటి స్వపరిపాలనా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సమాధానమిచ్చారు. వంతెన పని, జాతీయ రహదారిపై గనుక, భారత ప్రభుత్వం మొత్తం ఖర్చు భరిస్తున్నది. ఖర్చు రు 27½ లక్షలు (రంగాపురం వద్ద వంతెన పని కూడా మంజూరు చేశారు. ఎట్టి అవరోధాలు జాతీయ రహదార్లకు కలుగ రాదన్న మాత్రం ఆధారంగా సే ఈపథకాలు మంజూరైనాయి."

రిజిస్టర్లలో కులప్రస్తుతి

కేంద్ర సూచనపై రాష్ట్రం మౌనం

హైదరాబాద్ జులై 9: ఫారములు, రిజిస్టర్లలో కులప్రస్తుతిని రద్దు చేయుటకు సంబంధించ భారత ప్రభుత్వము వారి ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వము అభిప్రాయం ఏమీ ఇవ్వలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సోమవారం శాసనసభలో శ్రీ కాశిరెడ్డికి చెప్పారు.

బంజర్ల పంపిణీ

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానముగా సంవత్సరంలో బంజర్ల పంపిణీని పూర్తి చేయాలని పుత్తర్వులు జారీ అయినట్లు తెలియజేశారు.

పోచంపాడు ప్రాజక్టు

పోచంపాడు ప్రాజక్టు గూర్చి మహారాష్ట్ర ప్రభుత్వముతో సమాధానము కోసము ఎదురు చూస్తున్నట్లు శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానము ఇస్తూ పట్టిసీమ వర్క్సు మంత్రి చెప్పారు.

చిత్తూరుజిల్లా పాఠశాలలు

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానము ఇస్తూ చిత్తూరు జిల్లాలో 299 పాఠశాలలను జిల్లాబోర్డు వారు స్వాధీనము చేసుకున్నారనీ ఇంకా 48 ని స్వాధీనం చేసుకోవలసి వుందనీ విద్యా మంత్రి తెలియజేశారు.

కేంద్ర సిబ్బందిసమ్మె

ఆంధ్ర రోడ్డురవాణా సిబ్బంది మద్దతు

విజయవాడ జూలై 10: ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సిబ్బంది యూనియన్, కేంద్ర ఉద్యోగుల సమ్మెను పూర్తిగా బలపరస్తాందని యూనియన్ అధ్యక్షుడు మక్తూం మొహిద్దీన్ నెడెక్కడ చెప్పారు.

సమె జరగకుండా కేంద్ర ప్రభుత్వం కయశికిలా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యూనియన్ 7 వ వార్షిక సమావేశం ప్రసంగిస్తూ, రోడ్డురవాణా సిబ్బంది కోర్కెలు వివరించారు. నిరుడు ఒప్పుకున్న కోర్కెలో రవాణా సంస్థ ఇంకా అనుమతి జరపాల్సి ఉందనీ ఇకనైనా ఆలస్యం లేకుండా వాటిని అమలు జరుపుతారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

రవాణాసంస్థ ప్రధానాధికారి గురుపర్యాల సమావేశాన్ని ప్రారంభిస్తూ కొన్నితరగతుల ఉద్యోగులకు బత్తాను 1-1-60 నుంచి 2-4-60 కు పెంచాలని నిర్ణయించినారని మిగతా కోర్కెలను ఆలస్యం లేకుండా అమలుపరచాలని ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

తంతితపాలా సౌకర్యాలు

మద్రాసు, జూలై 9: తంతి తపాలా శాఖలో సమ్మెజరిగే పక్షములో జిల్లా కేంద్రాలకు పట్టణాల్లో కొద్ది కార్యాలయములుమాత్రం పనిచేయగలవని అధికార ప్రకటనచేశారు.

నగరంలోని 99 తపాలా కచ్చేరీలలో 21 మాత్రము పనిచేస్తాయి. వీనికితోడు 36 అనుబంధ బట్వాడా కార్యాలయాల ఏర్పాటు చేస్తారు.

మద్రాసు నగరంలోను, జిల్లాలోనూ తంతి తపాలా ఏర్పాట్లను వివరిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వానికి టెలిగ్రాఫ్ పనివారి మద్దతు

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ యూనియన్ మద్రాసుశాఖ (లైన్‌మెన్ 4-వ శ్రేణివారు) ఉపాధ్యక్షుడు, కార్యదర్శి దాదాపు సగంమంది సభ్యులు యూనియన్‌కు రాజీనామా ఇచ్చి సమ్మెలో సంబంధం వదులుకున్నట్లు తెలుస్తున్నది.

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958 నవంబరునుంచి అమలు పరుస్తామన్న నూతన స్కేల్సు యన్. జి. వోలందరికి యింతవరకు లభించలేదు. ముఖ్యముగా గ్రేడ్ 11 హిందీకి తెలుగు పండితులకు తీరని అన్యాయము జరిగినది. హిందీ పండితులకు గ్రేడ్ 1 స్కేలు నిర్ణయించినా, ఫలితము పాందేవారు, జిల్లాకు రెండు కంటే ఎక్కువలేదు. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయుల స్కేళ్ళను తిరిగి పరిశీలించాలని విజ్ఞప్తి.

నెలువలి శ్రీరాజు,
(సహాయ కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారమండలి.)

యిల్లెందు తాలూకా గేటు కారేపల్లి గ్రామంలో యిటీవల జరిగిన ఖమ్మంజిల్లా కాంగ్రెస్ రాజకీయ మహాసభలలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పరచ లక్ష్మీనరసింహారావు స్వాగతప్రసంగం జరుపుచున్న దృశ్యం. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంగళరావు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్ధారెడ్డి తదితరులున్నారు.

అస్సాంలో పలుప్రాంతాలకు కల్లోలం విస్తరణ

ప్రతీకారంగా బెంగాల్‌లో లూటీలు, కాల్పులు, కర్ఫ్యూ

గౌహతి, జూలై 10: అస్సాంలోని మూడు జిల్లాలలో ఖాసీ జైంటియాహిల్స్, శివసాగర్, లఖింపూర్‌లలో- పరిస్థితి నిన్న కొంత మెరుగైనదికాని ఇతర ప్రాంతాలలో దహనకాండ, దోపిడీలు జరిగినట్లు యింకా వార్తలు వస్తూనేవున్నవని నిన్న సాయంకాలం షిల్లాంగ్‌లో రాష్ట్రప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

రాష్ట్ర అధికారభాషా సమస్యపై గత 15 రోజులుగా అస్సాం అల్లకల్లోలమైన విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వ ప్రకటనబట్టి ఇంకా యిలా తెలుస్తున్నది.

గోల్పారాలో అల్లరులు మరొకపట్టి దివిజనకు వ్యాపించినవి. మూడుగ్రామాలలో శరణార్థులయిన్నను తగులబెట్టారు.

దురాంగ్ జిల్లాలో దురాణాబు తగులబెట్టారు. గుంపులు విచ్చలవిడిగా తిరిగి ఘోరకృత్యాలు పాల్పడుతూ వున్నందువల్ల పరిస్థితి ఉద్రిక్తగా వుంది.

నాగాంగ్ జిల్లాలోకూడా పాలా చోట్ల దహనచర్యలు, తీవ్ర సంఘర్షణలు జరిగినవి.

పాండూ-లూంబిగ్ లమధ్య రైల్లురాక పోళ్ళలు నిలిచిపోయినవి.

గత 24 గంటలలోను కాచార్ జిల్లాలో పరిస్థితి చాలా మెరుగైనదని డిప్యూటీ కమీషనర్ నిన్న ప్రకటించారు. బాబాబెర్ లోమటుకు ఒకపాకను ఒక చిన్న ఫ్యాక్టరీని తగులబెట్టారు.

గోలేస్వార్‌కు పొందిన దాదాపు 200 మంది శరణార్థులను, రాంగియా ప్రాంతాలకు పొందిన మరి 200 మంది శాంతిపరులను శాంతి సంఘాలవారు క్షేమస్థలాలకు తీసుకొనివెళ్ళి ఏమీ క్షమాపణకాదని ఆభయమిచ్చారు.

నేడు గౌహతిలో ఉదయంనుంచి సాయంకాలంవరకు కర్ఫ్యూ అమలు పరచలేదు.

పశ్చాత్తాపం

ఉత్తర కామరూపులో అల్లరులు జరిగిన ప్రాంతాలలో పర్యటించి ఎనిమిదవ తేదీ సాయంకాలం షిల్లాంగ్‌కు తిరిగివచ్చిన అస్సాం ఆర్థికమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఒక ప్రకటన చేస్తూ ఆ ప్రాంతాలలో దౌర్జన్యాలకు ఒడిగట్టినవారు యిప్పుడు పశ్చాత్తాపపడుతున్నారని, ఇరువదిలక్షల పరాయివారిని తిరిగి తీసుకొనివచ్చినట్లయితే రక్షించగలమని ప్రతిజ్ఞ చేశారని వెల్లడించారు.

శాంతిరక్షణ సైన్యానికి అప్పగించడంలేదు

అస్సాంలో శాంతిరక్షణ బాధ్యతను సైన్యానికి అప్పగించవలసినదని అనుకొంటున్నట్లు తెలుపడిన వార్తలు నిజంకాదని న్యూఢిల్లీలో నిన్న అధికారరీత్యా తెల్పారు.

రెండుమూడురోజులలో అస్సాంలో శాంతిపూర్తిగా నెలకొనగలదని, ఇప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చినదని రాష్ట్ర గవర్నర్ కేంద్రప్రభుత్వానికి ఒక నివేదిక పంపారు.

బెంగాల్‌లో పోలీసు కాల్పులు, లూటీలు

ప్రతీకారం విక్షతరూపం: ఆరుగురి మృతి

కలకత్తా, జూలై 9: అస్సాంలో రాష్ట్ర అధికారభాషా సమస్యపై జరుగుతున్న అల్లరులకు ప్రతీకారంగా ఉత్తర బెంగాల్‌లోని కిలిగిరి, అలీపుర్‌దార్, జల్పాయ్ గురిలకు రుష్కృత్యాలు జరుగగా అరుగురు గురుగ్రణం పాలైనారు. వీరిలో ఇద్దరు పోలీసు కాల్పులవల్ల మృతి చెందారు.

అస్సాం శాసనసభలో ప్రతిపక్షం నాయకుడు శ్రీ హరదేశ్వర్ గోస్వామిపై నేటి ఉదయం బిలిగురి స్టేషన్‌లో దౌర్జన్యం జరపయత్నించిన 4000 మందిని చెదరగొట్టేందుకై పోలీసులు కాల్పులు పాల్పించారు. తత్ఫలితంగా యిద్దరు మృతి చెందారు.

శ్రీ గోస్వామిపై దాడి చెయ్యలేకపోయినందున, సుంపు పేర్వరు దిశలలో వెళ్ళిపోయి ఖాటీలు సాగించింది. పోలీసు ఆఫీసర్ ఇంటికి, సిలిగిరి రైల్వే స్టేషనుకు నిప్పు పెట్టింది.

శ్రీ గోస్వామి సురక్షితంగావున్నట్లు తెలుస్తున్నది. ఆయన సతీ సమేతంగా దార్జిలింగ్ నుంచి గౌహతికి వెడుతూ సిలిగిరి రాగా అల్లరులు జరిగినవి.

పోలీసులు సైన్యం పహరాయం కోరారు. వారు పిథులలో గస్తీ తిరగ వారంభించినప్పటినుంచి ప్రశాంతత నెలకొన్నది. సిలిగిరిలో సూర్యాస్తమయం నుంచి సూర్యోదయంవరకు కర్ఫ్యూ విధించారు. సిలిగిరినుంచి 8000 మంది యిక్కడకు పరారైవచ్చి తమ కష్టగాథలు చెప్పుకోగా ప్రజలు ఉద్రిక్తులైనారు. అస్సాంలో ఘోర దౌర్జన్యాలకు నిరసనగా సిలిగిరి పట్టణంలో నేడు హర్తాళ్ జరిపారు.

నేడు 150 మందికి పైగా బెంగాలీలు అస్సాంనుంచి కలకత్తాకు వచ్చారు. ప్రయాణీకుల సంఖ్య హెచ్చిపోతున్నందున అస్సాంనుంచి బెంగాల్‌కు అదనపు ప్యాసింజర్ బస్సులు నడుపబడుతున్నవి.

అస్సామీ వైద్యులు బెంగాలీ క్షతగాత్రులకు చికిత్స గరపడం లేదని, పత్రికలు ఆహార ధాన్యాలు అమ్మడంలేదని ఒక బెంగాలీ ప్రయాణికులు చెప్పింది.

అస్సాం అల్లర్లు క్షమార్హంకావు

నెహ్రూ ఖండన

న్యూఢిల్లీ, జూలై 9: అస్సాంలో జరుగుతున్న అల్లరులు క్షమించదగినవని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఖండించారు.

దేశీయ భాషలను ప్రోత్సహించడానికికాని, అభివృద్ధి పరచడానికి కాని ఇది మార్గం కాదన్నారు.

అస్సాం ప్రజలకు సందేశం పంపుతూ హింసాత్మక చర్యలు ప్రజాస్వామిక, శాంతియుత పద్ధతులలో అభ్యుదయాన్ని మొదలంట నిర్మూలించగలవని హెచ్చరించారు. అస్సాంలో జరుగుతున్న కల్లోలం రాష్ట్ర భవిష్యత్తుకు విఘాతకరమని కొట్టి చెప్పారుకూడా.

కృష్ణమీనన్ ప్రయాణం

షిల్లాంగ్‌లో పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం శ్రీ కృష్ణమీనన్ రేపు ఉదయం యిక్కడనుంచి విమానంలో బయలుదేరి వెడుతున్నారు.

శ్రీ నెహ్రూను అస్సాం వెళ్ళిరావలసిందిగా పశ్చిమ బెంగాల్‌లోని పార్టీ మెంటు సభ్యులు ఏడుగురు కోరినట్లు కలకత్తానుంచి వార్త చేరింది.

ఏశాఖ పట్నంలో 'కోల్డు స్టోరేజి'

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

హైదరాబాద్ జూలై 9: విశాఖపట్నంలో త్వరలోనే ఒక కోల్డు స్టోరేజిని నిర్మిస్తున్నారు. ఇందుకు 2½ లక్షల రూపాయల ఖర్చు అంచనా వేశారు.

ఇవాళ శాసన సభలో శ్రీ నున్నయ్య ప్రశ్నకు సమాధానము ఇస్తూ చేపలు పట్టే గ్రామాలను రోడ్లతో కలిపి విక్రయ సౌకర్యాలను ఎక్కువ చేసే నిమిత్తము రు 7 లక్షల 12 వేలు మంజూరు చేసినట్లు మత్స్యశాఖ మంత్రి శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

కమ్యూనిస్టేతర దేశాలమధ్య ఇతోధికసహకారానికి దారి

చైనావిధానాలఫలితం: మెహతా వ్యాఖ్య

న్యూయార్కు, జూలై 8: కమ్యూనిస్టు చైనా విధానాల ఫలితంగా ఆసియాలో కమ్యూనిస్టేతర దేశాలు ఆర్థిక, సాంస్కృతిక, సంబంధాలను మరింతగా పెంపొందించుకో గలవని, అవి క్రమేణా రాజకీయ, సైనిక ఒప్పందాలకు కూడా దారి తీయవచ్చని ప్ర. పో-పా. అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నిన్న తమ గౌరవార్థం జరిగిన ఒక విందులో తమ అభిప్రాయం వెలిబుచ్చారు. ఇంకా ఇలా అన్నారు.

"ప్రస్తుత పరిహద్దులు అలాగే వుండగలవని హామీ నిస్తే ఆసియా దేశాలు సంతోషించ గలవు. ఈ పరిహద్దులు సంప్రదాయ సిద్ధంగాను, ఐక్యరాజ్య సమితి ఆమోదంతోను, నాలుగు అగ్ర రాజ్యాల అనుమతితోను, ఏర్పాటయి వుంటున్నట్టివి. అయితే చైనా పెద్దరింపుల, ప్రమాదంవల్ల ఈ దేశాలలో కొన్ని క్రొత్త పరిణామాలు సంభవించవచ్చు. కొన్ని ఆసియా దేశాలు సమిష్టి రక్షణ చర్యలు తీసుకోవచ్చు."

"ఆర్థిక సహకారం క్రమంగా బహుళార్థ సహాయ కార్యక్రమంగా మారి ప్రాంతీయాభివృద్ధి పథకాలు దూరాంధ్ర పచ్చు. వాటిద్వారా ఇప్పుడు ఆసియాకు వచ్చిపడ్డ ప్రమాదం పాశ్చాత్య సామ్రాజ్యవాదం కాదు. చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షయే. ద్వితీయ ప్రపంచ సంగ్రామానికిముందు జపాన్ సామ్రాజ్యవాద ప్రమాదంవలె వున్నది ఇప్పటి చైనా విస్తరణకాంక్ష."

"భూటానులో చేరరాదన్న చైనా సమర్థనీయమే. కాని రాజరాజు ఇది తప్పించుకునే చైనాఖరీలాగాకూడుతోంది. భారత-చైనా వివాదంపై నేపాల్, అఫ్ఘనిస్తాన్‌లు మాట్లాడకుండా వూరుకొన్నాయి",

"ఆసియాను ఆక్రమించే యత్నం రక్షణసంస్థినుంచి, ఇతరకూటాల వప్పందనుంచి విముక్తంచేయాలని పాశ్చాత్యులను కోరుతున్నాను. గోవా, పశ్చిమ ఇరియన్, మొదలయినచోట్ల పాశ్చాత్య బలగ చిహ్నాలను పూర్తిగా తొలగించాలి."

"ఐక్యరాజ్యసమితి రెండు పెద్ద కూటాల కీచులాటకు కేంద్రంగా వుండరాదు. వారు ఒకరితోకరు అదుపులో వుంచాలని చూసే కన్నా వారిలో ఐక్యత పెంపొందించుకోవటం ముఖ్యం."

చేతబడి ప్రభావం!

ఇండోర్, జూలై 10: శరీరమంతటా మూదులున్నాయా అని అనిపించే ఒక యువకునికి సంబంధించిన సమాచారం ఇక్కడకు తెలియవచ్చింది. ఇతని వయస్సు 80 ఏళ్లు. దక్షిణదేశానికి చెందిన కార్మికుడు. తంబల్ వద్ద గాంధీసాగర్ డామ్ నిర్మాణంలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఇతడు శరీరంలోని వివిధ భాగాలలో తీవ్రమైన కొప్పులతో బాధపడుతున్నాడు.

శస్త్రవైద్యుడు, ఇతని శరీరంలో ఏదో ఒక భాగంపై శస్త్రచికిత్స చేసినప్పుడల్లా, అక్కడ తుప్పుపట్టిన సూది ఒకటి కనిపిస్తోంది. ఈ సూదులు వివిధ అంగాలలోకి ఎల్లా చొచ్చుకొని పోయాయో వైద్యుడు గాని, రోగిగాని చెప్పలేకపోయారు.

ఇప్పుడొక యువతి రంగంలోకి వచ్చి ఈ విచిత్రానికి కారణం చెబుతోంది. ఆమె చెప్పే సంజాయిషీ నిత్యశంకితులకు అంగీకారయోగ్యం కాకపోవచ్చుగాని, రోగి మాత్రం పూర్తిగా ఒప్పుకున్నాడు.

ఆమె చెప్పే కథ ఇది: ఈ యువుపుడు ఒక వ్యక్తి (కథచెప్పే వ్యక్తి) ప్రేమించాడు. కాని తరువాత చేసిన వాగ్దానాన్ని భంగపరిచి, వేరొక స్త్రీని వివాహం చేసుకున్నాడు. విరుగ్నాహంతో ఆమె, చేతబడి చేయటంలో పేరు పడ్డ ఒక వృద్ధుని ఆశ్రయించింది.

ఈ మంత్రగాడు మట్టితో ఆ యువకుని బొమ్మను తయారుచేసి, దానిమీద పెక్కుసార్లు సూదులు గ్రుచ్చాడు. తరువాత ఆ బొమ్మను తీసుకొని వెళ్ళి ఆ యువకుని ఇంటి సమీపంలో పాతిపెట్టాడు. కొన్నాళ్లు గడిచిన తరువాత ఆ యువకునకు శరీర మంతటా మరదవిషరీతమైన నొప్పి ప్రారంభమయ్యాయి. చివరకు శస్త్రచికిత్స కూడా పొందవలసి వచ్చింది.

రోగి మరదవస్తు గూర్చి తెలుసుకొన్న తరువాత, ఆ స్త్రీని (చేతబడి చేయించిన ఆమె) అతనిమీద జాలికలిగింది. మళ్లీ ఆ మంత్రగాడి వద్దకు వెళ్లి చేతబడి తిప్పించాలని ప్రయత్నించింది కాని అంతకు పూర్వమే, అతడు (మంత్రగాడు) మరణించినందువల్ల వీలు కాలేదు. ఈ ప్రేమ గాథను రోగి అంగీకరించాడు.

ఇంకా యువకుని వ్యాధిని కుదర్చటం సాధ్యం కాలేదు కాని, ఏవాటికైనా అతని శరీరంలోఉన్న సూదులు అయిపోవచ్చునని, అతనికి పూర్తిగా జబ్బుపోతుందనీ, శస్త్ర వైద్యుడు ఆశిస్తున్నాడు.

కటాంగాలో సైన్యం తిరుగుబాటు

ఇద్దరు యూరోపియనుల వధ: బెల్జియన్ పారాట్రూపర్‌ల సంసిద్ధత

బ్రిస్సెల్స్, జూలై 10: కాంగోలో తిరుగుబాటు జరిపిన ఆఫ్రికన్ సేనల బారినుంచి యూరోపియనులను రక్షించేందుకు బెల్జియన్ సైన్యాలు నిన్న మొట్టమొదటిసారి జోక్యం కల్పించుకొన్నవని ఇక్కడి బెల్గా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

కటాంగా రాష్ట్రరాజధాని ఎలిజబెత్ విల్లికు ఉత్తరంగా దాదాపు 400 మైళ్ళ దూరంలోవున్న కబాలాలో దాడులకు గురైన యూరోపియనులను రక్షించేందుకు బెల్జియన్ సేనలు తరలి వెళ్ళినవని ఎలిజబెత్ విల్లినుంచి సమాచారం చేరినట్లు ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

కబాలాలో పరిస్థితి క్షణక్షణానికి విషమిస్తున్నది. తిరుగుబాటుసైనికులుగుంపులుగుంపులుగా వచ్చి ప్రయాణీకులను నానా హింసలు పెట్టుతున్నారట.

కటాంగారాష్ట్రంలో తిరుగుబాటు జరుగుతున్నదని, తిరుగుబాటులో పాల్గొన్న సైనికులు ఇద్దరు యూరోపియనులను వధించి, చాలామందిని గాయపరచివారని వార్త చేరింది. నదిదాటి పరారౌతున్న శరణార్థులపై సైనికులు కాల్పులు జరిపారు.

1200 మంది బెల్జియన్ రిజర్వు పారాట్రూపర్‌లను కాంగోకు పంపడానికి సిద్ధంగా వుండవలసిందని ఉత్తరాలు జారీ చెయ్యబడినవి.

ఎలిజబెత్ విల్లినుంచి యూరోపియన్‌లు ఘంటాకొలదీ వలసపోతున్నారు.

లుమంబా హత్యకు కుట్ర

కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుమంబా హత్యకు కుట్ర పన్ని వారకి కారణంపై బాదాపు 20 మంది బెల్జీలోనులను లియోపాల్డ్ విల్లి (కాంగో రాజధాని)లో నిర్బంధంలో వుంచారు. వారిలో అధికులు పౌరులు.

కాంగో రాజధానిలో మొన్న తీవ్ర కల్లోలం జరిగిన నిన్న ప్రశాంతంగా వుంది.

అమెరికా సహాయ కార్యక్రమ ప్రతినిధి ఒకరిని కాంగో సైనికులు చితకగొట్టినారని లియోపాల్డ్‌విల్లిలోని అమెరికా రాయబారి కార్యాలయ ప్రతినిధి ఒకరు ఆరోపించారు.

బెల్జియన్ రాయబారి కార్యాలయంలోనికి కాంగోలీస్ సైనికులు చొరబడి అయుధాలతోసం బెదికినారట.

కాంగో రాజధాని చేజే, స్వాతంత్ర్యంవచ్చిన తొమ్మిదిరోజులకు, పూర్తి ఆఫ్రికన్ నగరంగా కన్పించింది. శ్వేతజాతివారు రెట్టయూ కైటకు రాలేదు.

కల్లోల కారకుడు

లియోపాల్డ్‌విల్లి జూలై 9: కాంగోలో కల్లోలానికి బెల్జియన్‌దళాల మాజీసేనాని జనరల్ జాన్సెన్స్ కారకుడని కాంగో ప్రధాని శ్రీ లుమంబా ఒక గోష్ఠిలో పేర్కొన్నారు. కొందరు ఆఫీసర్లు, ప్రతిపక్షంవారు తిరుగుబాటును రెచ్చగొట్టినారనికూడా చెప్పారు.

లియోపోల్డ్‌విల్లి, జూలై 8: కాంగో రిపబ్లిక్‌లో గత పన్నెండు గంటలుగా భయంకరంగా సాగిన అంతర్యుద్ధం ప్రధాని శ్రీ పాట్రిస్ లుమంబాకూ, విప్లవ నాయకులకూ మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా హఠాత్తుగా ఆగిపోయింది.

ఈ సంప్రదింపుల తరువాత లియోపోల్డ్‌విల్లిలో అనధికార పూర్వకంగా ప్రవేశించి బెల్జియనులను భయభ్రాంతులు కావించిన మార్షల్‌లా ఎత్తివేయబడిందనీ, విప్లవ నాయకులకూ ప్రభుత్వానికీ మధ్య కొప్పందం కుదిరిందనీ ప్రధాని ప్రకటించారు.

ఈ పన్నెండు గంటలలో మూడు కాంగోలోని యూరోపియన్లు బాధులకు గురైనట్లు తెలుస్తున్నది. వారు పారిపోయే మార్గాలను పాయుధ పౌరులు గస్తీ కాయటంతో వారికి మార్గం దుర్గమమైంది. నగరమంతటా సాయంత్రం ఆరు గంటలనుండీ కర్ఫ్యూ ప్రారంభమైంది.

కల్లోలం పద్దు మణగిన తరువాత ప్రధాన మంత్రి ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం, విప్లవకారులూ, భవిష్యత్తులో అధికారులంతా కాంగో బాగుకు గా వుండాలనీ బెల్జియనులు కేవలం పాంతీయ పలుకుబడారులుగానే ప్రవర్తించాలనే నిర్ణయంపై సమాధాన పడ్డారని ప్రకటన తెలియజేస్తున్నది.

సేనాధ్యక్షుడుగా కాంగో వ్యక్తే నియమించబడతాడు. శ్రీ లుముంబా రక్షణ మంత్రిగా కొనసాగుతాడు. ఈ నిర్ణయాలు విప్లవకారుల పలతో సంప్రదింపులు జరిపి పదవ మంత్రి మండలి సమావేశంలో జరిగాయని ప్రకటన తెలియజేస్తున్నది.

కొందరు యూరోపియన్లు తెనమ హత్యచేయాలని ప్రయత్నించి విఫలులయ్యారని కాంగో ప్రధాని ప్రకటించారు.

కాంగో ప్రస్తుతం చాల ప్రశాంతంగా వుంది, వీధులలో యూరపీయన్ స్త్రీలు పిల్లలూ యేమీ జరుగనట్లుగా మామూలుగా తిరుగుతున్నారు.

వంశధారపడమ కట్టుకు గండి

వెంటనే మరమ్మతు చేస్తామని ఒరిస్సా హామీ

హైదరాబాద్, జూలై 9: కర్నూలు పర్యటన్న మంత్రి తరపున నేడు శాసన సభలో శ్రీ నున్నయ్య ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఒరిస్సా ప్రాంతంలో వున్న వంశధార ఎడమవైపు కట్ట ఇటీవల గండి పడినట్లు విద్యా మంత్రి చెప్పారు.

మరమ్మతులు గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒరిస్సాకు వ్రాశారనీ, ఇటీవల ముఖ్య మంత్రి జరిపిన తర్పలలో వెంటనే మరమ్మతులకు పూనుకుంటున్నట్లు ఒరిస్సా ప్రభుత్వమువారు హామీ ఇచ్చినట్లు మంత్రి తెలియజేశారు. ఈ మరమ్మతులవల్ల చాలా భూమికి కుంత నివారణ అవుతుందన్నారు.

లోకసభ సభ్యుని మృతి

హైదరాబాద్, జూలై 10: లోక సభలో నల్గొండ నియోజకవర్గం ప్రతినిధి శ్రీ డి. రాజయ్య నిన్న పాయుత్రం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు.

ప్రజాపరకాళల నిర్వహణకు ఉద్దేశించిన ఖర్చులు జారీచేసిన ఖరీతంగా ఏర్పడిన విషమపరిస్థితిపై చర్చజరిపేందుకై పార్లమెంటు అత్యవసర సమావేశం

కేంద్ర ఉద్యోగుల సమ్మెకు ప్రతిఘటన

విజయవాడ పటణ కాంగ్రెస్‌చే ప్రత్యేక సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 6: ఈనెల 11 నుండి కేంద్ర ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన సమ్మెను నిరోధించడంలో అవసరమైన చర్యలు తీసికొనేందుకు పట్టణ కాంగ్రెస్ సంఘం యీదినువారితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. శ్రీయుతులు మరుపిళ్ళచిట్టి(అధ్యక్షుడు) మల్లల శ్రీరామమూర్తి (కార్యదర్శి) కుందేరు సత్యనారాయణ, మాజేటి రామమోహనరావు పచ్చిపులుసుసుబ్బారావు, రాంభీమశంకరరావు, శిరిపురపు కోటేశ్వరరావు, అనుమోలు కెట్టి శ్రీరాములు, పురాణం విశ్వనాథశాస్త్రి, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, గుడివాడ పేర్రాజు, రాతిపిళ్ళ సైదు అప్పలస్వామి డి. సుబ్బరామయ్య ఎన్. శివరామకృష్ణయ్య బి. వీరరాఘవరావు, పి. ఎల్లయ్య, వై. వీరరాఘవరావు. టి. లక్ష్మణరావు, ఎన్. కనక సీతారామయ్య, ఎం. వెంకట్రామయ్య, రాచర్ల చంద్రశేఖరం, డాక్టర్ ఎన్. సత్యనారాయణ కె. మధుసూదనరావు శ్రీమతి అచ్చమాంబ శ్రీమతి పోతిన అచ్చాయమ్మగార్లు.

విద్యావంతులయిన యువకులు 150 మంది ప్రభుత్వ కార్యాలయంలో పని చేయుటకు తమపేర్లను నమోదు చేయించుకున్నారు.

దేశంలో మహత్తర ప్రణాళికలు త్వరితగతిని నిర్వహింపబూనుకున్న సమయంలోను సరిహద్దులలో చైనా దురాక్రమణను ఎదుర్కోవలసియున్న క్లిష్ట పరిస్థితిలోను కేంద్ర ఉద్యోగులు సమ్మె తలపెట్టడం ప్రజాశ్రేయస్సుకు ప్రతిబంధకమని యీ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం మొన్న జరిగింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళచిట్టి అధ్యక్షత వహించారు.

వూల్విచ్ పాలిటెక్నిక్‌లో సైబీరియా విద్యార్థులకు అసోసియేట్ షిప్పులు ప్రసాదించారు. శ్రీ డంకన్ (నడుమ) శ్రీ అకినటుంజేలు వీటిని పొందారు. సర్ థామస్ స్పెన్సర్ వారితో మాట్లాడుతున్నారు.

రాష్ట్రపతి జీతంలో 3 వంతులు తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 10: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ తమ జీతంలో చాలాభాగం తగ్గించుకున్నారు.

రాజ్యాంగచట్టప్రకారం నెలకు 10 వేలు జీతం తీసుకుంటామన్నారు, 1960 ఆగస్టునుంచీ ఆయన రు 2500 మాత్రమే తీసుకుంటారు. ఈ జీతం కేంద్రమంత్రి జీతంకన్నా కొద్దిగా ఎక్కువ.

తమ జీతం తగ్గించాలోడానికి నిర్ణయించుకున్నట్లు, రాష్ట్రపతి ప్రధానమంత్రికి తెలియజేశారు.

1952 లో డా॥ ప్రసాద్ తమ జీతంలో 4 వేలు తగ్గించుకున్నారు. ఆ తరువాత 1955 లో మరో వెయ్యి తగ్గించుకొన్నారు.



ఆంధ్ర ఏజెంట్లు,
ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ.

అస్సాం పరిస్థితి

గౌహతికి శ్రీ మీనన్ సంజీవరెడ్డిగార్ల ఆగమనం

గౌహతి, జూలై 10: రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ రాష్ట్రభాషా విషయంలో ఏర్పడిన పరిస్థితిని తెలుసుకునేందుకు నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు.

శ్రీ మీనన్ వెంట కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా వున్నారు. అస్సాం గవర్నరు జనరల్ శ్రీ నగేష్, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అహమ్మద్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సిద్ధినాథ శర్మ, తిక్కిన అధికార, అసంతృప్తులతో సంప్రతించేందుకు విమానాశ్రయం నుండి నేరుగా "సర్క్యూట్ హౌస్"కు వీరు వెళ్లారు.

శ్రీ సంజీవరెడ్డి సాయంత్రం షిల్లాంగ్‌కు వెళ్లుతారు. తేజ్‌పూర్ మీదుగా శ్రీ మీనన్ ఢిల్లీకి తిరిగి వస్తారు

పరిస్థితి మెరుగైందని, ముఖ్యంగా గౌహతి, షిల్లాంగ్‌లలో గత 24 గంటల నుండి ప్రశాంత వాతావరణం ఏర్పడిందని నేటిఉ॥ ప్రభుత్వప్రతినిధి తెల్పారు. శాంతి భద్రతల నిర్వహణ సైన్యము తీసుకున్నదనే వార్తను ఈ ప్రతినిధి ఖండించారు. ఆయా ప్రాంతాలలో సైన్యము ప్రభుత్వ విజ్ఞప్తిపై సివిల్ అధికారులకు సహాయము చేస్తున్నదని ఈయన తెల్పారు.

కామరూప్ జిల్లాలోను, గోల్పారా టవున్‌లోను, దుబ్రి, దంగైగోన్‌లలో సైన్యము సివిల్ అధికారులకు సహాయము చేస్తున్నది.

తేజ్‌పూర్, నౌగాంగ్, జోర్‌హాట్, డిబ్రూగర్‌లలో కూడా సహాయపడవలసిందిగ సైన్యాన్ని కోరారు. ఈరోజు సైన్యాలు ఆ ప్రాంతాలు చేరుతాయి. రైల్వే అధికారులు విజ్ఞప్తి చేసుకున్నందున టిన్‌సుకి అలుండింగ్, అలిపూర్-దువార్స్‌లవద్ద సైన్యాలు ఉంచబడ్డాయి. అలిపూర్ నుండి కొట్టుకోవడాలు జరిగినట్లు వార్తలందాయి అని ప్రభుత్వ ప్రతినిధి తెల్పారు.

(తొలి వార్తలు 8 వ పేజీలో)

హోసూరు-వేపనపల్లి సరిహద్దుల వివాదం

"ఆరణియార్ సమస్యతోపాటు చర్చించాలని అభ్యర్థన

హోసూరు, జూలై 7: హైదరాబాదులో ఈ నెల 18 వ తేదీన ఆంధ్ర, మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రులు అరణియార్ ప్రాజెక్టు సమస్యలను చర్చించినప్పుడు సేలంజిల్లాలోని హోసూరు-వేపనపల్లి సరిహద్దు వివాదాన్ని కూడా చర్చించాలని కోరుతూ సేలంజిల్లా ఆంధ్ర సరిహద్దు సంఘం కార్యదర్శి శ్రీ జె. ఎస్. కోదండరామయ్య నేడొక ప్రకటనచేశారు.

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదాన్ని పరిశీలించిన శ్రీ పటాస్కర్ హోసూరు సమస్యను ప్రజాసామ్య విరుద్ధంగా తన పరిశీలననుంచి మినహాయించి, భవిష్యత్తులో పరిష్కారానికి వదిలివేశారనికూడా వీరు తమ ప్రకటనలో వివరించారు. హోసూరు—వేపనపల్లి సరిహద్దుసమస్య మూడు భాషాభాగాలకు సంబంధించినది. మద్రాసుమంత్రులు చేస్తున్న వాదన యథార్థానికి విరుద్ధమున్నారు. శ్రీ కోదండరామయ్య తమ ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ పటాస్కర్ హోసూరు సమస్యను తన తీర్పునుంచి మినహాయించినప్పటికి, విడిగా ఈ సమస్యా పరిష్కారానికి రెండుమార్గాలు సూచించారు. ఆంధ్ర, మైసూరు, మద్రాసు ప్రభుత్వాలు ఈ సమస్యను విడిగా పరిష్కరించుకోవాలని తన నివేదికలోని ఒక భాగంలో సూచించారు. మరొకచోట ఇది ఆంధ్ర మద్రాసు ప్రాంతాలకు సంబంధించిన వివాదం కనక ఆరెండు ప్రభుత్వాలు విడిగా పరిష్కరించుకోవాలన్నారు. పటాస్కర్ నివేదికలోని 12 వ పేజీలో ఇలా వుంది.

"ఈ హోసూరు వేపనపల్లి సమస్య, ఈ వివాదంలో స్వల్పమైనది. దీనిని ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు విడిగా పరిష్కరించుకో వచ్చు."

"దీనినిబట్టి హోసూరు సమస్యా పరిష్కారానికి ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు ప్రయత్నించే అవకాశాన్ని ఈ నివేదిక పూర్తిగా యిస్తున్నది. హోసూరు వేపనపల్లి లో మిగిలిన గ్రామాల వివాదం ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదంలో ప్రధానభాగంగా వుంది. ఇది పరిష్కారంకానప్పుడు ఆంధ్ర మద్రాసు సరిహద్దు వివాదం పూర్తిగా పరిష్కారమైనట్లు కాదు. ఇతర త్రా కారణాలవల్ల ఈవిషయాన్ని పాలకులు విస్మరించారు.

"వేపనపల్లి ఫిర్కాలోని మూడు తెలుగు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చడంతో, సరిహద్దుల్లో తెలుగు ప్రాంతాలు ఒకదాని కొకటి అనుకొని వుండాలనే సమస్యకు అవకాశంలేదు.

ఆంధ్ర సరిహద్దురేఖ వేపనపల్లి ఫిర్కాలో ఆరు మైళ్ళ వరకు విస్తరించింది. ఆంధ్ర సరిహద్దుకు హోసూరు సరిహద్దుకు మధ్య కొన్ని గ్రామాలు మాత్రమే వున్నాయి. కుప్పం నుంచి వేపనపల్లి గ్రామానికి మంచి రోడ్డు వేయడానికి ఆంధ్ర ప్రభుత్వం ఈ మధ్యనే ఉత్తరువు జారీ చేసింది కూడా.

"ఆంధ్ర-మద్రాసు సరిహద్దు వివాదం చర్చకు మద్రాసు ప్రభుత్వం పిలవంచేసిన బాతృభాషల వివరాల చిత్రపటాలలో, వేపనపల్లి ఫిర్కాలోని కొన్ని తెలుగు గ్రామాల ఉనికి తప్పుగా చూపారు. తెలుగు గ్రామాల సన్నిహిత్వాన్ని విస్మరించారు. గ్రామాల హద్దులను స్థూలంగా చూపారు. ఈ చిత్రపటాలలో ఇలా చూపిన ఈ గ్రామాల ఉనికి పూర్తిగా తప్పు, రెవెన్యూ, పల్నేపటాలలో చూపిన ఈగ్రామాల ఉనికికి, వానికి ఎక్కడా సంబంధంలేదు. మాతృభాషల చిత్రపటాలలో, రెవెన్యూశాఖ చిత్రపటాలను పోల్చిచూడగా పెద్దతప్పులు నాకు కానవచ్చాయి.

ఉదాహరణకు, 15 వ నెంబరు గ్రామం పూర్తిగా తెలుగు గ్రామం దీనినితప్పుగా చూపారు. వాస్తవంగా ఈ గ్రామంబక్కనైపున 17 వ నెంబరుఅనితెలుగు గ్రామానికి, మరొకతె నైపున 10, 11 నెంబరుగ్రామాలకు సన్నిహితంగావుంది. ఇవన్నీ పూర్తి తెలుగు గ్రామాలు. 8 వ నెంబరుగ్రామానికి సమీపంలో హోసూరు తాలూకా గ్రామాన్నొకదానిని మినహాయించారు. దీనినికూడా పటంలో చూపినప్పుడు, తెలుగు గ్రామాలమధ్య సైపర్గికమైన సన్నిహితత్వం మరింతగా స్థిరపడుతుంది. 11 నెంబరు తెలుగు గ్రామం, మరొక ఒకటవ నెంబరు తెలుగు గ్రామానికి ఆనుకొని వుంది. ఈ ఒకటి, మూడు నెంబరు గ్రామాలు హోసూరు హద్దును కలపుతున్నవి. ఈ విధంగా వేపనపల్లి ఫిర్కాలోని తెలుగు గ్రామాలద్వారా, ఆంధ్ర హద్దు నుంచి హోసూరు తాలూకా హద్దుకు సైపర్గికమయిన సన్నిహితత్వం స్పష్టంగా వుంది.

"ఇక హోసూరు తాలూకా పూర్తిగా తెలుగు ప్రాంతం. భౌగోళికంగా, సాంస్కృతికంగా, చారిత్రకంగా, భాషా పరమయికంగా ఆంధ్ర దేశంలో అంతర్భాగం కాదగినది. 1958 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడే దీనిని ఆంధ్రలో చేర్చవలసింది. కాని దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్య విరుద్ధమైన యోచనవల్ల ఇంతకాలంగా ఈ ప్రాంతం భవితవ్యం అపరిష్కృతంగా వుండిపోయింది.

"1955 లో ఆంధ్ర, మద్రాసు మంత్రులు సరిహద్దు వివాద పరిష్కారానికి మద్రాసులో కలుసుకున్నప్పుడు హోసూరు-వేపనపల్లి మూడు భాషా ప్రాంతాలకు చెందినవి కనక అవి విడిగా పరిష్కరించాలని, రెండు భాషాప్రాంతాల వివాదం ముందుగా పరిష్కరించుకోవాలని మద్రాసు మంత్రులు సూచించారు. శ్రీ పటాస్కర్ కూడా ఈ విషయంలో మద్రాసుప్రభుత్వానికి సహాయపడ్డారు. ఇంతవరకు హోసూరు భవిష్యత్తు ఎటూ తేలకుండావుండిపోయింది కనక ఇప్పుడైనా ఈ సమస్యను కూడా చర్చించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

"ఎస్కోపోర్ట్సుమాత్" కు అగ్నిప్రమాదం

లండన్, జూలై 9: బేల్స్‌లోని, మిల్‌ఫోర్డ్-హావెన్ హార్బర్‌లోని "ఎస్కో పోర్ట్సు మాత్" టాంకర్‌లో 4 మార్టు ప్రేలుడు సంభవించిన తర్వాత నిప్పు అంటుకొని ఒక నావికుడు మరణించాడు. 8 మంది గాయపడ్డారు.

ఉదయం 11-30 గంటలకుటాంకర్‌పై నిప్పు అంటుకొన్నది. వెంటనే పెద్దమంటగా మండినది. అగ్నిమాపకదళం వారు వెంటనే అక్కడివళ్ళి మంటలవార్పారు. ఈ ఓడలో 32 వేల టన్నుల ముడినూనె ఉన్నది. 5 గంటలసేపటికి అగ్నిమాపకదళం మంటలవార్పగల్గింది.

మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, మదనపల్లి, బెంగుళూరు, మద్రాసు పిలుపు ననుసరించి రాక!

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్యశాచ వృత్తిలో సంప్రదించండి.

1. మచిలీపట్నం: ప్రతినెల 11 వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30) సింధ్రభవన్ హోటల్, ఫోన్: 16.

2. ఏలూరు: ప్రతినెల 11 వ తేదీ (సా॥ 3-00 నుండి 6 గం॥ వరకు) వసంత్ మహల్ లాడ్జి, ఫోన్: 90-ఎ.

3. రాజమండ్రి: ప్రతినెల 12 (ఉ॥ 7-30 నుండి సా॥ 4-00 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-A.

4. బెజవాడ: ప్రతినెల 13-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 3 గం॥ల వరకు) బెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286.

5 గుంటూరు: ప్రతినెల 13 (సా॥ 4-0 నుండి 7-30 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్ స్టేషన్‌రోడ్డు. ఫోన్: 181.

6 నెల్లూరు: ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7-30—మ॥ 12-00) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100.

7 చిత్తూరు: ప్రతినెల 14-వ తేదీ (సా॥ 4-30 నుండి 7-30 వరకు) ఒరియంటల్ లాడ్జ్, బోర్డింగ్ & లాడ్జింగ్, బస్ స్టాండు ఎదురు.

8 కడప: ప్రతి నెల 15-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12 గం.లవరకు) ట్రావెలర్సు బంగాళా, రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్: 72.

9. మదనపల్లి: ప్రతి నెల 15 వ తేది (సా॥ 3-30 నుండి 7 వరకు) అలంకార్ హోటల్.

10 బెంగుళూరు: ప్రతినెల 16-వ తేదీ (ఉ॥ 7-30 - 12-30) 27 తేదీ (సా॥ 3—7-30) 28 వ తేదీ (ఉ॥7-30 నుండి 12-30) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్, నెం. 5, సంపంగి టాంక్ రోడ్. ఫోన్: 2161.

11. మద్రాసు: ప్రతినెల 28వ తేదీ (సా॥ 5 నుండి 7-30) 29 తేదీ (ఉ॥ 7-30నుండి 12-30; సా॥ 4నుండి7-30) ఉడ్‌లాండ్స్ హోటల్, నెం. 5, సంపంగి టాంక్ రోడ్. ఫోన్: 2161.

11. మద్రాసు: ప్రతినెల 28వ తేదీ (సా॥ 5 నుండి 7-30) 29 తేదీ (ఉ॥ 7-30నుండి 12-30; సా॥ 4నుండి7-30) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్‌రోడ్, మైలాపూరు. ఫోన్ 86461

బేరేలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి బలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ గుండె జబ్బు, మతిభ్రమ, అజీర్ణ వ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు. మరియు యితర ప్రమాదకరమైన వ్యాధుల కన్నింటికి.

Navratna Kalpa Pharmacy, Jullundur City, (India)

Printed and Published for Nagaswara Rao Pesala (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, 687 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambha Prasad; Phone Madras 2544 & 21747, Hyderabad 8708.

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో జెట్ విమానాల నిర్మాణం

—నాసర్ వెల్లడి

కైరో, జూలై 10: గత రాత్రి 12 వేలమంది సభ్యులుగల జనరల్ కాంగ్రెసు జాతీయ సంఘం ప్రారంభసమావేశంలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ జెట్ విమానాన్ని నిర్మించినట్లు ప్రసిడెంట్ నాసర్ వెల్లడించారు. 10 దినాల క్రితం ఈ విమానం ప్రయాణం చేసిందని నాసర్ చెప్పారు. సమావేశ సభ్యులు నాసర్ ప్రకటనకు హర్షధ్వనులు చేశారు.

తెక్కిన అరబ్ దేశాలకు కావలసిన న్ని జెట్ విమానాలను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఫాక్టరీలు ఉత్పత్తి చేయగలవని నాసర్ అన్నారు. కొత్త యంత్రసామగ్రి కూడా కొన్నారు. లేక "బ్రైనర్లు" అయినది నెల్లడించలేదు.

జూలై 23 వ తేదీన 8 వ విప్లవ వార్షికోత్సవ సందర్భంలో ఈ జెట్ విమానాలు ప్రదర్శనలు జరుపుతాయి.

15 దినాలక్రితం ఇజ్రేల్ తనదేశంలో జెట్ విమానాలు తయారు చేయబడ్డాయని చేసిన ప్రకటనకు బదులుగా శ్రీ నాసర్ ఈ విషయం ప్రకటించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ సమావేశానికి భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ హాజరయ్యారు. సమావేశం రెండుగంటలు జరిగింది. విదేశీ వ్యవహారాలమంత్రి మహమ్మద్ ఫౌజీ [illegible]

నిరుద్యోగ నివారణకు దశవర్ష ప్రణాళిక

--శ్రీ వి.వి. గిరి సూచన

ఎర్నాకులం, జూలై 9: కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నిరుద్యోగ సమస్య దేశానికి ఒకసవాల్ అని, దానిని నిర్ణీత పథకం ప్రకారం ఎదుర్కోవలెనని నేడు చెప్పారు.

నిరుద్యోగ సమస్య నివారణోపాయాలు పరిశీలించి, వాటిని అమలు పరచేందుకు ఒక దశవర్ష ప్రణాళికను శ్రీ గిరి ఈమధ్యాహ్నం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సూచించారు.

"నిరుద్యోగము, పూర్తి పనిలేక పోవడాలను రాజకీయ వారీలు అభిప్రాయ భేదాలతో చూడకూడదు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రణాళికను తయారుచేసేందుకు ప్రభుత్వానికి పార్టీలన్నీ సహాయము చేయవలెను" అని శ్రీ గిరి చెప్పారు.

"కేరళ ఆర్థికపరిస్థితి బాగుపడకపోతే ప్రజలలో నిస్పృహ ఏర్పడుతుంది. ఇందుకు కేంద్రంలో నా పలుకుబడిని వినియోగించ దలచాను. కొన్ని సూచనలు కూడా చేయదలచాను. కేంద్రం సహాయంతోను, కార్యదీక్షతతోను ఆర్థిక పరిస్థితిని బాగుపరుచుకోగలరని భావిస్తున్నాను."

ఉదయం శ్రీ గిరి కొచ్చిన్ ఓడరేవు దర్శించారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు సమస్య

ఏపరాల సేకరణకై అధికారులసంఘం ఏర్పాటు

బెంగ్లూరు, జూలై 2: మైసూరు ప్రభుత్వం మైసూరు-మహారాష్ట్రాల సరిహద్దు సమస్య పరిష్కారానికి కావలసిన లెక్కలు, సమాచారాల సేకరించేందుకు ఒక అధికారులసంఘం నియమించింది. ఈవిషయం బెంగ్లూరు జిల్లా ప్రచురణాధికారిచేసిన పత్రికా ప్రకటన నేడు తెల్పింది.

సన్నజామ్‌కండీలో ముఖ్యమంత్రి శ్రీ జెట్టి ఈ సమాచారాన్ని తెల్పారని పత్రికా ప్రకటన పేర్కొన్నది.

సంఘం కావలసినంత వ్యవధిని తీసుకుంటుందని, ఇంతకాలంలోనే సమాచారాన్ని అందజేయవలెనని కట్టుబాట్లు లేవని శ్రీ జెట్టి చెప్పారు.

మరాఠి మాట్లాడేవారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరాఠి, కన్నడ భాషలలో అచ్చయినరిజిష్టర్లను గ్రామ లెక్కలను తయారుచేసేందుకు ఉపయోగిస్తారని శ్రీ జెట్టి చెప్పారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ పత్రికావిలేఖరుల సమావేశంలో గత సోమవారం "ఈ నెల్లంబగురు మైసూరుప్రభుత్వం తన కరుతగురుచేస్తుందని భావిస్తున్నాను. ఆ తరువాత ఉభయరాష్ట్రాల అభిప్రాయాలను 4 గురు సభ్యులుగల సంఘం పరిశీలిస్తుంది." అన్నారు.

కోజికోడ్ వ్యాపారికి బెయిల్ నిరాకరణ

కోయంబత్తూర్, జూలై 8: డొంక నోట్లకేసు సందర్భంలో అరెస్టుకావించబడిన కోజికోడ్ సుగంధద్రవ్య వ్యాపారస్తుడు బాలకృష్ణ మొదలియార్‌కు సెషన్సుజడ్జి శ్రీ కుహమద్ కుట్టి బెయిలు యివ్వటానికి నిరాకరించాడు.

అనేకరాష్ట్రాలలో వ్యాపించిన యీ నేరాలు పరిశోధించటం ప్రభుత్వ అపరాధ పరిశోధకులకు జటిలమైన సమస్య అనీ అందువల్ల నిందితులను విడుదల చేయటం సి. ఐ. డి. శాఖవారి పరిశోధనను కష్టతరంచేయటమే కాగలదనీ, పబ్లిక్ ప్రాసిక్యూటరు ఈకేసులో ఘనత వహించిన సి. ఐ. డి. అధికార్లు పని చేస్తున్నందువల్ల పరిశోధన రెండు మూడువారాలలో ముగుస్తుందనీ అంగువల్ల యీపరిస్థితిలో బాలకృష్ణ మొదలియార్‌కు, బెయిలు ఇవ్వనిరాకరిస్తున్నాననీ సెషన్సుజడ్జి పేర్కొన్నారు.

గోబీ సబ్‌మాజిస్ట్రేటు బాలకృష్ణ మొదలియార్‌కు ఇదివరకే బెయిలు నిరాకరించారు.

సాయి నిలయంలో గురుపూర్ణిమ

మద్రాసు, జూలై 8: ప్రస్తుతము ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టుటకు ఇది సమయంకాదు గనుక కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మెలో చేరవలదని స్వామి కేశవయ్యజీ భక్తులకు సలహా ఇచ్చారు.

నిన్న సాయంత్రం గురుపూర్ణిమ సందర్భమున సాయి నిలయంలో మహాపూజ జరిగింది. స్వామి కేశవయ్య భక్తులకు ప్రసాదం, సాయివిగ్రహ నాణెములు పంచిపెట్టారు.

విసర్జన

INDIAN WEIGHT CONVERSIONS

Quintals = 100 Kgs	Kilos = 1 Ton	Seers = 40 Sers	Seers = 1 Maund	Maunds = 1 Kg.
Mds. Srs.	Srs. Tolas		Kg. Gms.	Qtls. Kg.
2-27	1-6	1	.933	.37
5-14	2-11	2	1-866	.75
8-2	3-17	3	2-799	1-12
10-29	4-23	4	3-732	1-49
13-16	5-29	5	4-666	1-87
16-3	6-34	6	5-599	2-24
18-30	7-40	7	6-532	2-61
21-17	8-46	8	7-465	2-99
24-5	9-52	9	8-398	3-36
26-32	10-57	10	9-331	3-73
53-23	21-35	20	18-662	7-46
80-15	32-12	30	27-993	11-20
107-7	42-69	40	37-324	14-93
133-38	53-47	50	46-655	18-66
267-37	107-14	100	93-310	37-32

5 Tolas = 1 Chattak 1 Gm. = .0353 oz.
16 Ch. = 1 Seer 1 Kg. = 2.2046 lbs.
40 Sr. = 1 Maund 100 Kg. = 1.968 Cwt.
1 c.m. = 0.3937 in. 1 K.m. = 0.6214 m.
1 metre = 1.0936 yd. 100 Kg. = 1 Quintal

Shilpi S.O.M.12 TEL

ప్రతి ఒక్క పెద్దసైజు స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్ బుడ్డికి రంగు రంగులతో కూడిన ఒక మెట్రిక్ కన్వర్షన్ స్కేలును మీకు బహుమతిగా యిస్తారు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి



ఎక్కడ లైఫ్‌బాయ్ ఉన్నదో అక్కడ ఆరోగ్యము వున్నది!

ఎండ వేడిమిగానున్న వేసవిరోజు ... లైఫ్‌బాయ్‌తో స్నానము ఎంతో ఆనందకరము! బడలికను, తడబాటును పారద్రోలటకు లైఫ్‌బాయ్‌ని మించినదేదీ లేదు. ఆరోగ్యవంతమైన హాయిగొలుపుటకు లైఫ్‌బాయ్‌కేదీ సాటిరాదు! ప్రతిరోజూ విరిగా మీకు మరికి అంటుకుంటుంది... లైఫ్‌బాయ్ నల్లు మురికిలోనున్న క్రిములను తడిగిచేయును. కుటుంబములో అందరూ లైఫ్‌బాయ్‌తో స్నానము చేయుటవల్ల ఆరోగ్యముగా వుంటారు!

E.18-X54 TL